www.vaarthavedhikasurya.com
RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

యాదాద్రి భువనగిరి | మంగళవారం 08, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 265 | పేజీలు: 08 | వెల: 5/

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు



- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత : మంత్రి కోమటిరెడ్డి

నిజామాబాద్,జూలై7 (వార్త వేదిక సూర్య): తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

మిగతా 2లో..



## నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే..

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు

కరీంనగర్,జూలై7(వార్త వేదిక సూర్య): తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశు సంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసు కోవాలి? గొర్రెలు,

మిగతా 2లో..



## తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ పెట్టండి

- క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి
- ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ ఇక్కడే నిర్వహించండి..
- క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి
- కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీ,(వార్త వేదిక సూర్య): ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణుల ఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్‌శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచరల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి,

మిగతా 2లో..

## వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు!



- ప్రతి ఇంట్లో రెండేసి మొక్కలు నాటండి
- వనమహోత్సవం2025 ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్, జులై 7 (వార్త వేదిక సూర్య):

వనమే మనం.. మనమే వనం అని పెద్దలు చెప్పారు. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలని ప్రధాని పిలుపునిచ్చారు.. అమ్మలు కూడా పిల్లల పేరుతో మొక్కను నాటండి. ప్రతీ ఇంట్లో కనీసం రెండు మొక్కలు నాటండి. మీ పిల్లల్లాగే వాటిని సంరక్షిస్తే తెలంగాణ రాష్ట్రమంతా పచ్చదనంతో నిండిపోతుందని వనమహోత్సవం2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే..

మహిళలను ప్రోత్సహిస్తూ మా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతను ఆడబిడ్డలకు అప్పగించాం. ఆర్టీసీలో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు.. ఆర్టీసీకి వెయ్యి బస్సులను అద్దెకు ఇచ్చేలా ప్రోత్సహించి వారిని బస్సులకు యజమానులను చేశాం. హైటెక్ సిటీలో విప్రో, మైక్రోసాఫ్ట్ సంస్థలు ఉండేచోట మహిళా సంఘాలు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేసుకునే సదుపాయం కల్పించాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పట్టణ ప్రాంతాల్లో మహిళలు కూడాను మహిళా సంఘాల్లో చేరండి.

ఈ ఏడాది మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు రుణాలు అందించాం. అన్ని రంగాల్లో ఆడబిడ్డలను ముందు భాగాన నిలపాలని ప్రయత్నిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహిళా రిజర్వేషన్ రాబోతోంది. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చేబాధ్యత నేను తీసుకుంటా.



## అబద్దాలతో సీఎం కాలక్షేపం



- ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూలై7(వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో..



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం


- పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్,జూలై7(వార్త వేదిక సూర్య): సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ

మిగతా 2లో..

## అక్బరుద్దీన్‌కు 'హైడ్రా' చుట్టమా?

- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమాధానం చెప్పాలి
- మీడియా సంస్థలపై దాడులకు తెగబడుతుంటే సర్కారు ఏం చేస్తోంది?
- కాంగ్రెస్ పాలనలో కేసీఆర్‌కు చట్టాలు వర్తించవా?
- రేవంత్ రెడ్డి.... నిన్ను అకారణంగా జైల్లో వేసిన సంగతి మర్చిపోయావా?
- మీలో పౌరుషం చచ్చిపోయిందా?
- బీఆర్ఎస్‌తో కుమ్మక్కైపోయారా?
- లేకుంటే కాళేశ్వరంసహా అన్ని స్కాంలు చేసిన ఆ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- తెలంగాణ కేసీఆర్, కేటీఆర్ జాగీర్ కాదు
- ఖబడ్దార్... ఇష్టమొచ్చినట్లు చేస్తే మిమ్ముల్ని రోడ్లపై తిరగనీయం
- మీడియాపై దాడులు చేస్తే మీ అంతు చూస్తాం
- ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడి చేసిన 2 గంటల్లోనే మా కార్యకర్తలు టీ న్యూస్ ఛానల్ సంగతి చూస్తారు
- నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్, జులై 7 (వార్త వేదిక సూర్య):

అక్రమ నిర్మాణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా? అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు... ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. "అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు

మిగతా 2లో..

## అక్బరుద్దీన్ కాలేజీ భవనాన్ని కూల్చుతారా? లేదా?

- ఆయనకో న్యాయం? అట్టడుగు పేదలకు ఇంకో న్యాయమా?
- ఆ కాలేజీల్లో చదివే వాళ్ల జీవితాల మీకు ముఖ్యమా?
- మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల జీవితాలు మీకు పట్టవా?
- కష్టపడి చెమటోడ్చి ఇండ్లు కట్టుకున్న మధ్య తరగతి ప్రజలు బతుకులు మీకు లెక్కలేవా?
- తక్షణమే అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన్ కాలేజీ భవనాన్ని కూల్చివేస్తారా? లేదా?
- లేకుంటే ప్రజల పక్షాన ఆ పని మేమే చేస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద్రరావు అల్టిమేటం
- మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులు దుర్మార్గమని వ్యాఖ్య
- మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రామచంద్రరావు
- తక్షణమే బీజేవైఎం కార్యకర్తలు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థలకు రక్షణ కల్పించాలని ఆదేశం
- మీడియా సంస్థలపై చేయి వేశారో... టీ న్యూస్ ఛానల్ అంతు చూస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు హెచ్చరిక

హైదరాబాద్, జులై 7 (వార్త వేదిక సూర్య):

పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్బరుద్దీన్ ఒవైసీ కాలేజీ కట్టిన మాట వాస్తవమేనని, అందులో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున వారి జీవితాలను నాశనం చేయలేమని ఇయాళ కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది... నేనడుగుతున్నా... మూసీ పరివాహక ప్రాంతంలో, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో వేలాది మంది పేదలు,

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# అక్బరుద్దీన్‌కు 'హైడ్రా' చుట్టమా?

(మొదటి పేజీ తరువాయి)

కాదా? ఎంఐఎం నాయకులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరు. కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు పలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరు? ఇదేం పద్ధతి.."అంటూ మండిపడ్డారు. బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కథనాలు రాసిందనే కారణంతో ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై ఆ పార్టీ నాయకులు దాడి చేసేందుకు సిద్ధమవడంపైనా కేంద్ర మంత్రి నిప్పులు చెరిగారు. మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు.

'రేవంత్ రెడ్డిగారు.. మీకు పౌరుషం లేదా? మిమ్ముల్ని ఆకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా? అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా? కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేసి జైలులో వేయడం లేదు"అని నిలదీశారు. మహా టీవీపై దాడి చేసినప్పుడే కఠినంగా వ్యవహరించి ఉంటే ఈ పరిస్థితి ఉత్పన్నమయ్యేది కాదు కదా? అని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు "మీకు దమ్ముంటే ఏబీఎన్, ఆంధ్రజ్యోతిపై దాడులు చేసి చూడండి. మీరు దాడి చేసిన రెండే రెండు గంటల్లోనే మీ బీఆర్ఎస్ ఆఫీస్ ను, అందులోని టీవీ ఛానల్ సంగతి మా బీజేవైఎం నాయకులు చూస్తరు." అని హెచ్చరించారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి, భీమారం మండలాల్లో సోమవారం పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు. అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు. ఏమన్నారంటే...మేడిపల్లి మండలం లోని దమ్మన్నపేట నుండి కాచారం వయా కల్వకోట, రంగాపూర్ గ్రామాల వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 47 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉంది. ఈ రహదారిలోనే 1 కోట్ల 80 లక్షల రూపాయలు వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉంది. అందులో భాగంగా మేడిపల్లి మండలంలో 1 కోటి 58 లక్షల రూపాయల జాతీయ ఉపాధి నిధులతో 9 అంతర్గత రోడ్లను నిర్మించినం.

పాతబస్తీ సల్కం చెరువు భూమిలో అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన కాలేజీ జోలికి పోబోమని, ఒకవేళ చర్యలు తీసుకుంటే అన్యాయం జరుగుతుందని హైడ్రా కమిషనర్ చెప్పడం మూర?త్వం. ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమా? సంబంధిత అధికారి నిర్ణయమా? స్పష్టం చేయాలి.

అక్బరుద్దీన్ ఒవైసీకి కొమ్ములున్నాయా? ఎందుకు మినహాయింపు ఇవ్వాలి? అట్లయితే మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు, చిన్న చిన్న ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న వేలాది మంది పేదల ఇండ్లను కూల్చేశారు కదా? వాళ్లు మనుషులు కాదా? వాళ్ల ప్రాణాలకు విలువ లేదా? అక్బరుద్దీన్ కాలేజీ భవనంపై యాజమాన్యానికి నోటీసులెందుకు ఇవ్వలేదు. వెంటనే ఖాళీ చేయాలని నోటీసులిచ్చి విద్యా సంవత్సరం ముగిశాక కూల్చేస్తామంటే సరిపోయేది కదా? ఆ పని ఎందుకు చేయలేదు? ఒక్క అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉందా? పేదలకు విలువ లేదా?

కానిస్టేబుళ్లపై దాడి చేసే ఒవైసీ మనుషులకు వాళ్లకు వత్తాసు పలుకుతారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారు. తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిస్తుంటే వత్తాసు పలుకుతారు. ఇదేం పద్ధతి? ఒవైసీ ఆస్తులకు, అరాచకాలకు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? వాళ్లు ఏమైనా కబ్జాలు చేయొచ్చా? అరాచకాలు చేయవచ్చా? తక్షణమే సీఎం సమాధానమివ్వాలి.

మొన్న మహా టీవీ పై దాడి చేసిన బీఆర్ఎస్ నాయకులు ఆంధ్రజ్యోతిలో వాళ్లకు వ్యతిరేకంగా ఎడిటోరియల్ రాస్తే ఆ పేపర్, టీవీపై కూడా దాడి చేసేందుకు సిద్ధమవుతున్న పోలీసుల నుండి సమాచారం వచ్చింది. ఇదేం పద్ధతి? మహా టీవీపై దాడి చేసినప్పుడు వాళ్లను అరెస్ట్ చేసి కఠినంగా వ్యవహరిస్తే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు కదా? మీరు ఏబీఎన్ మీద దాడి చేసి చూపించండి. మా అధ్యక్షులు రామచంద్రరావు ఆదేశాల మేరకు యువ మోర్చా కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులకు చుక్కలు చూపిస్తారు. తెలంగాణలో ఇక బీఆర్ఎస్, కేటీఆర్ జాగీర్ కాదు. వాడు వీడు అని మాట్లాడితే రోడ్ల మీద నీ కాన్వాయ్ కూడా తిరగదు. రాధాక్రిష్ణ అన్నట్లుగా 'తెలంగాణకు ముందు మీ బతుకేంది? ఆనాడు రబ్బర్ చెప్పులు, ముడతల చెప్పులు వేసుకున్న బతుకు నీది. ఇయాళ వేల కోట్ల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయి? తెలంగాణ ఉద్యమంలో మీరెన్నడైనా లాఠీదెబ్బలు తిన్నారా? జైలుకు వెళ్లారా? ఇయాళ వేల కోట్లు సంపాదించి దుబాయి, మస్కట్ లో వ్యాపారాలు చేస్తోంది నిజం కాదా? తెలంగాణకు ముందు ఫైనాన్స్ పైసలు కట్టలేకపోతే కేసీఆర్ కారును కూడా గుంజుకు పోయింది నిజం కాదా? నా కొడుకు కొత్త షర్ట్ వేసుకుంటే కేసీఆర్ కొడుకు ఇష్టమొచ్చినట్లు ట్రోలింగ్ చేశారు. నా కొడుకుతో కొట్లాడే స్థాయి కేటీఆర్ ది. నేను మొన్ననే చిన్న పాత ఇల్లు కట్టుకున్నా. నాకు వేల కోట్ల ఆస్తులున్నాయని ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... ఎవరికి ఎన్ని ఆస్తులున్నాయో, ఎవరికి వేల కోట్ల బినామీ ఆస్తులున్నాయో తేల్చుకుందాం. దేవుడి వద్దకు వెళ్లి ప్రమాణం చేద్దాం.. దమ్ముంటే రావాలి.

ఆనాడు తెలంగాణ కోసం మాతోపాటు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మద్దతిస్తూ... కేసీఆర్ కుటుంబం ఎన్ని తప్పులు చేసినా ఆయనకు బాహాటంగా మద్దతిచ్చింది. ఆయనను హీరో చేసింది. ఇయాళ అదే పేపర్, టీవీ మీరు చేసిన తప్పులను ఎత్తి చూపితే మాత్రం తెలంగాణ వ్యతిరేక టీవీ, పత్రికని దాడులు చేయాలనుకుంటున్నారా? అసలు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నడు? దాడి చేస్తామని అన్న వెంటనే లోపలేసి బొక్కలే వేయకుండా మీనమేషాలు వేస్తోంది. టెన్త్ హిందీ పేపర్ లీక్ పేరుతో నన్ను, డ్రోన్ ఎగరేశారనే సాకుతో రేవంత్ రెడ్డి జైల్లో వేసి బెయిల్ రాకుండా చేసింది. మరి రేవంత్ కు ఆ పౌరుషం ఎటు పోయింది? వాళ్లను ఎందుకు జైల్లో వేస్తలేవు? వాళ్లతో ఎందుకు కుమ్మక్కైనట్లు? నేనడుగుతున్నా.. కాళేశ్వరంలో లక్ష కోట్లు దోచుకుంది నిజం కాదా? ఫోన్ ట్యాపింగ్ పేరుతో అందరి జీవితాలను నాశనం చేసింది వాస్తవం కాదా? ఈ ఫార్ములా కేసులో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? డ్రగ్స్ కేసులో, ఫాంహౌజ్ కేసులో, గొర్రెల స్కాం, విద్యుత్ కొనుగోళ్ల స్కాంలో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉన్నది నిజమా? కాదా? అయినా ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదు? కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా చట్టం కేసీఆర్ చుట్టంగా మారింది. ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడి చేసిన 2 గంటల్లోపే టీ ఛానల్‌పై దాడి తప్పదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్పటికే బీజేవైఎం కార్యకర్తలను ఆదేశించారు. అంతే తప్ప మీ ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు తెలంగాణ ప్రజలు భయపడరు. అసలు ఇట్లాంటి వాటిని సమర్ధించే వాళ్లకు సిగ్గుండాలి. అట్లాంటోళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడటం వారి అసమర్ధతకు నిదర్శనం. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, మీడియాకు బాసటగా నిలిచేందుకు బీజేపీ సిద్ధం. తెలంగాణలోని లక్షలాది మంది కార్యకర్తలు అండగా ఉంటారు.

# అక్బరుద్దీన్ కాలేజీ భవనాన్ని కూల్చుతారా? లేదా?

(మొదటి పేజీ తరువాయి)

చెరువు శిఖం భూములని తెలియక డబ్బులు పెట్టికొని ఇండ్లు కట్టుకున్న మధ్య తరగతి ప్రజల ఇండ్లను ఎందుకు కూలుస్తున్నరు. వాళ్లు మనుషులు కాదా? వాళ్లవి జీవితాలు కావా? వాళ్లకు కుటుంబాలు లేవా? అట్లాంటి వాళ్ల ఇండ్లు ఎందుకు కూలగొడుతున్నరు? వాళ్ల జీవితాలను రోడ్డు పాలేందుకు చేస్తున్నరు? అక్బరుద్దీన్ కాలేజీకి ఒక న్యాయం? పేదలకు మరో న్యాయమా? కాంగ్రెస్ మార్క్ ఇందిరమ రాజ్యమంటే ఇదేనా?.. అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు దుమ్మెత్తిపోశారు.

నిజంగా అందరికీ ఒకటే న్యాయమైతే అక్బరుద్దీన్ కాలేజీ భవనాన్ని ఎందుకు కూల్చరు? గతేడాది నోటీసులిచ్చి గడువు పెట్టారు కదా? విద్యా సంవత్సరం కూడా ముగిసిన వెంటనే కూల్చివేస్తే.. ఆ కాలేజీ యాజమాన్యం వేరే బిల్డింగ్ చూసుకునేది కదా? విద్యార్థులకు ప్రత్యా మ్నాయ కాలేజీల్లో అవకాశం కల్పించాలి కదా? ఇవేమీ చేయకుండా అక్బరుద్దీన్ చెరువులు, పేదల భూములు, ప్రభుత్వ భూములు కబ్జా చేసినా, దాదాగిరి చేసినా, ఆఖరకు కరెంట్ బిల్లులు కట్టకపోయినా? తీవ్రవాదులకు ఆశ్రయమిచ్చినా వాళ్లకు రక్షణ కల్పిస్తా మంటే చూస్తూ ఊరుకోవాలా? తక్షణమే అక్బరుద్దీన్ కాలేజీని కూల్చి వేయాలి. లేకుంటే బీజేపీ ఆ పనిచేస్తుందని హెచ్చరిస్తున్నా... అని అన్నారు.

ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై బీఆర్ఎస్ మూకలు దాడులకు తెగబడుతున్నాయని ఇప్పుడే పోలీసుల నుండి సమాచారం వచ్చింది. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారు. ప్రజలు ఆ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మడం లేదని గ్రహించి ఏం చేయాలో తెల్వక అత్త మీద కోపం దుత్తమీద తీసినట్టు మీడియా సంస్థలపై దాడులకు తెగ బడుతున్నారు. మొన్న మహా న్యూస్‌పై దాడులు చేశారు. ఇయాళ ఏబీఎన్, ఆంధ్రజ్యోతి మీడియా సంస్థలపై దాడులు చేసేందుకు సిద్ధమైనరు.

నేను ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా... తక్షణమే మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలి. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. ఒకవేళ మీడియా సంస్థలు ఏదైనా తప్పుగా రాస్తే చట్టపరంగా, న్యాయపరంగా చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులు చేస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. అవసరమైతే మీడియా సంస్థలకు బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తుంది. తక్షణమే ఏబీఎన్, ఆంధ్రజ్యోతి కార్యాలయాలకు తగిన రక్షణ కల్పించాలని ఇప్పుడే బీజేపీ యువ మోర్చా నాయకులను ఆదేశాలు జారీ చేసిన.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులను హెచ్చరిస్తున్నా... ఇకపై మీడియా సంస్థలపై, అమాయక ప్రజలపై దాడులు చేశారో ఖబడ్దార్.... మీ అంతు చూస్తాం. మీలాగే మేం ఆలోచిస్తే మీ బూతు ఛానల్ "టీ"న్యూస్‌ను ఎప్పుడో భూస్థాపితం చేసే వాళ్లం. కానీ మీడియా సంస్థ లను బీజేపీ గౌరవిస్తోంది. మాకు వ్యతిరేకంగా రాసినా, కథనాలు ప్రచారం చేసినా తప్పులుంటే సరిదిద్దుకుంటాం. కావాలని తప్పుడు వార్తలు రాస్తే చట్ట, న్యాయపరంగా ముందుకు వెళతామే తప్ప దాడులు చేయబోం. ఎందుకంటే వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవించే పార్టీ బీజేపీ. అందుకే బీఆర్ఎస్ నాయకులను హెచ్చరిస్తున్నా.... మీడియా సంస్థలపై దాడులు చేశారో ఖబడ్దార్... టీ న్యూస్ అంతు చూస్తాం. 14 కోట్ల మంది బీజేపీ కార్యకర్తలు, కోట్లాది మంది నరేంద్రమోదీగారి అభిమానులు తలుచుకుంటే మీరు అడుగు కూడా బయటపెట్టలేరనే సంగతిని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నా అని అన్నారు.

# అబద్దాలతో సీఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్ధిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్ధిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ

చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టుకుంటున్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు.

కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?

కేసులు పెట్టుడు, రోకలిబండ ఎక్కించుడు, ఇష్టం వచ్చినట్టు కొట్టుడు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టుకోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చి తంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపిం చకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్ప కుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిల దీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు స్వభావం ఉంటుంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు. పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీఆర్ తెలిపారు.

# శ్రీశైలం వద్ద నేడు జలహారతి

## హాజరవుతున్న సిఎం చంద్రబాబు

**నంద్యాల,జూలై7(వార్త వేదిక సూర్య):** శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించనున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న జలహారతి కార్యక్రమానికి ఆయన హాజరు కానున్నారు. ఈ సందర్భంగా కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువ ఉన్న నాగార్జునసాగర్ కు నీళ్లు విడుదల చేసే కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొంటారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం శ్రీశైలం గేట్లు ఎత్తేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకి ఆహ్వానం పంపారు. గంగాహారతి కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనున్నారు. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి భారీఎత్తున వరదనీరు వచ్చి చేరుతుండటంతో శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండలా జలకళతో తొణికిసలాడుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరుగుతోంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. ఇప్పటికే 880 అడుగులకు చేరుకుంది. 215 టీఎంసీలకు గాను193 టీఎంసీలు ఉంది. దీంతో మంగళవారం అధికారికంగా గేట్లు ఎత్తేందుకు ప్రాజెక్ట్ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేయనున్నారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా గేట్లు ఎత్తిన తర్వాత కృష్ణమ్మకు చీరసారెలు సమర్పిస్తారు. ఉదయం నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు సహా స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు హాజరు కానున్నారు.



# తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(క్రీడలు) ఏ.పి.జితేం దర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీపీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీపీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి ఖమ్మం, సంపత్ కుమార్ నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ వరంగల్,పొన్నం ప్రభాకర్ మెదక్, జగ్గారెడ్డి హైదరాబాద్, కుసుమ కుమార్ మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే..

(మొదటి పేజీ తరువాయి)

బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి? అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సి ఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం తదితరులు పల్గొన్నారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు.

ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

◆ అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర

**హైదరాబాద్,జూలై7(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని కొత్త టెక్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లుగా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీజీఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా టెస్టింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు.

డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల టెస్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందుబాటులోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్ఐ యంత్రాల ఏర్పాటు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# చిన్నారి హత్యను ఛేదించిన పోలీసులు

## చిన్నమ్మే హత్య చేసినట్లు గుర్తింపు

**జగిత్యాల,జూలై7(వార్త వేదిక సూర్య):** జగిత్యాల జిల్లా కోరుట్లలో చిన్నారి హితీక్ష (5) హత్య కేసులో మిస్టరీ వీడింది. చిన్నమ్మ మమతనే చిన్నారిని హతమాచినట్లు పోలీసులు నిర్ధరించారు. తోడికోడలిపై కోపంతోనే ఐదేళ్ల చిన్నారి గొంతు కోసి ప్రాణాలు తీసినట్లు చెప్పారు. అనంతరం మృతదేహాన్ని బాత్రూమ్‌లో పడేసినట్లు గుర్తించారు. నిందితురాలిని అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కోరుట్లలోని స్థానిక ఆదర్శనగర్ కాలనీలో ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారి కొద్దిసేపటి తర్వాత సమీపంలోని ఓ ఇంటి స్నానాల గదిలో విగతజీవిగా కనిపించడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. మొదట ఆ ఇంటి యజమానిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. అతడికి ఫోన్ చేయగా తాను వరంగల్ జిల్లాలో ఉన్నట్లు చెప్పారు. స్థానికంగా ఉన్న వారే హత్యకు పాల్పడి ఉండచ్చన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. శనివారం రాత్రి 11 గంటలకు ఎస్పీ అశోక్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని వేకువజామున 4 గంటల వరకు క్షుణ్నంగా పరిశీలించారు. మృతురాలి ఇంటి వద్ద ఉన్న ఓ సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించి, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు జరిపారు. జాగిలాలు ఘటనా స్థలం నుంచి చిన్నమ్మ ఇంటికే వెళ్లి ఆగాయి. ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిన్నారిని ఆమె చిన్నమ్మే హత్య చేసినట్లు నిర్ధరించారు.






## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జూలై 07(వార్త వేదిక సూర్య):**
అనారోగ్యంతో బాధపడే వారు వైద్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సకాలంలో మెరుగైన చికిత్స తీసుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసన సభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ కోరారు. సీతాఫల్మండిలోని తన కార్యాలయంలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంధించిన పలువురు నేతలకు ఆర్థిక సహాయం చెక్కులు అందచేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో అనేక మంది వైద్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు డాక్టర్ హేమ సామల, కంది శైలజ శ్రీకాంత్, లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు

## ప్రతి మహిళ వడ్డీ లేని రుణాలు పొందాలి

**- జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుజాత**

**ఎల్ బి నగర్, జూలై 07(వార్త వేదిక సూర్య):**
దారిద్రరేఖకు దిగువన ఉన్న ప్రతి మహిళ పొదుపు సంఘంలో చేరి ప్రభుత్వం అందించే వడ్డీలేని రుణాలు పొంది ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జిహెచ్ఎంసి సరూర్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఏ. సుజాత అన్నారు. సోమవారం ఇందిర




మహిళ శక్తి సంబరాలలో భాగంగా సరూర్ నగర్ సంతోషిమాత పట్టణ మహిళా సమాఖ్యలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. శ్రీనిధి ప్రమాద బీమా, లోన్ బీమా వంటి ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని కోరారు. దోమల నివారణ పై అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, యుసిఓ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. విక్రాంత్ రెడ్డి, సిఓ లు వి. శోభన, జి. సహాదేవ్, బెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి కాలువల పైప్ లైన్ మరియు సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్

**సికింద్రాబాద్, జూలై 07(వార్త వేదిక సూర్య):**
ఎన్నో సంవత్సరులుగా సోమాజిగూడ డివిజన్ సుభాష్ నగర్ మురుగు నీటితో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో దీని శాశ్వత పరిష్కారంగా రూ:30 లక్షల రూపాయలతో సోమవారం నీటి కాలువల పైప్ లైన్ మరియు సిసి రోడ్ల పనులను స్థానిక కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. అక్కడ ఉన్న బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె



మాట్లాడుతూ... అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు మనోజ్ యాదవ్, గణేష్, బాబు, విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, రవి తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్

**సికింద్రాబాద్, జూలై 7(వార్త వేదిక సూర్య):** సోమవారం తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమంలో మాజీ మంత్రి ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్ సోమాజిగూడ డివిజన్ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ రహమాత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డితో కలసి పలువురు కాంగ్రెస్ నేతలు



పాల్గొన్నారు. అనంతరం విజ్ఞాపన పత్రాలు స్వీకరించి కలెక్టర్‌తో మాట్లాడి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు

# ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజానికి ఆదర్శం

**తొర్రూర్,జూలై 07(వార్త వేదిక సూర్య):**
ఎమ్మార్పిస్ అవిర్భవ దినోత్సవం సదర్భముగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని తొర్రూర్ లో ఎమ్మార్పీఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోనైనది ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణను తొర్రూర్ మండల ఇన్చార్జి మంద యాకమల్లు మాదిగ ఆవిష్కరించారు తదుపరి జరిగిన సమావేశానికి జిల్లా కార్యదర్శి బచ్చలి వెంకన్న మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసుకోనైనది ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమానుల తిరుపతిరెడ్డి డాక్టర్ రాజేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎన్నో రూపాలలో ఎస్సి ఏబిసిడి వర్గీకరణకు ఉద్యమాలు చేసి ఏబిసిడి సాధించుకోవడం గొప్ప ఉద్యమ ఫలితంగా భావించాలి అంతే కాకుండా ఎమ్మార్పీఎస్ ఉద్యమం సమాజంలో ఉండబడిన సబ్బండ వర్గాలకుఎంతో మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించి ఫలితాలను సాధించిపెట్టిందని ఆ ఉద్యమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు కృష్ణ మాది గ ఎలాంటి ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ఉద్యమం నడిపిన విధానం అన్ని రాజకీయ సామాజిక సంస్థలకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుంది అని అన్నారు భవిష్యత్తులో మాదిగ జాతి సమాజానికి ఎంతో అవసరం అని అన్నారు కృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వివిధ సామాజిక సంస్థల కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు ఎంఈఎఫ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ లు సోమవారం ఐలయ్య మాదిగ తొర్రూర్ ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య మాదిగ ఏర్పుల వెంకన్న కుంట కొమ్ము బిక్షపతి అనుభవ వెంకన్న గౌడ్ రాసేట్టి వెంకన్న ఏర్పుల పూర్ణచందర్ రాయి శెట్టి ఉపేందర్ బందు వెంకన్న బంధు కొమరయ్య ప్రవీణ్ రమేష్ ఎల్లయ్య తదిరులు పాల్గొన్నారు.




# యువతలో చైతన్యం నింపిన ఎమ్.ఆర్.పి.ఎస్ వార్షికోత్సవం



**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 07(వార్త వేదిక సూర్య):**
ఎమ్.ఆర్.పి.ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ ప్రేమావతి పేట్ గ్రామంలో ఎమ్.ఆర్.పి.ఎస్ కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్.ఆర్.పి.ఎస్ స్థాపకుడు మంద కృష్ణ మాదిగ చేపట్టిన బహుజన ఉద్యమాలు సమాజంలో న్యాయం కోసం గళం విప్పే వారికే అన్ని పీడిత వర్గాలకూ మార్గదర్శకంగా నిలిచాయని అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా సోమవారం జరుపుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

మాదిగ వర్గానికి రాజకీయం, విద్య, ఉపాధిలో సమాన హక్కులు రావాలంటే సంఘటితంగా ముందుకు సాగాలన్నారు. యువత ఈ ఉద్యమ పాఠాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ, శంకర్ రావు మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ, నాన్నగారి రాంచందర్ మాదిగ, గోల్కొండ రాజు కుమార్, గడ్డం సామెల్, యాదగిరి, ఎడ్లకాడి సూర్యం, లేవిరాజ్, నవీన్, వెంకటేష్, దావిద్, శ్రీహరి, ఎ. మహేందర్, శ్రీరామ్, కృష్ణ, గౌతమ్, జనార్దన్, మహేష్, అనిల్ కుమార్, సుమన్, నర్సింగ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వన మహోత్సవం

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 07(వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ( పి జె టీ ఎస్ ఏ యూ ) లో వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎంవో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు టీ. ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. వన మహోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజా ప్రతినిధులు కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకుంటోంది. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి, అది పెరిగే వరకూ చూసుకోవాలి. ఇవాళ నాటే మొక్కలు రేపటి తరాలకు ఊపిరిగా మారతాయి. ప్రకృతి దెబ్బతినకుండా ఉండాలంటే మనం అంతా కలిసి పని చేయాలి. తెలంగాణను హరిత తెలంగాణగా మార్చే దిశగా ప్రజలు భాగస్వామ్యం కావాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




పిలుపునిచ్చారు.

స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ... మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని పెంపొందించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వీసీ అల్దాస్ జానయ్య, పీజేటీఎస్ఏయూ అధికారులు, విద్యార్థులు, అటవీశాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో టిఆర్ఎస్ సత్తా చాటాలి

**- తొర్రూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు**

**తొర్రూరు, జూలై 07(వార్త వేదిక సూర్య):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని తొర్రూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అన్నారు. మండలంలోని చింతలపల్లి ఎంపీటీసీ పరిధిలలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సోమవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సన్నహ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో తొర్రూరు మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీరామ్ సుధీర్, మాజీ జెడ్పీటీసీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన అభివృద్ధి పనులే ప్రజలకు కనబడతాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు ఏమి చేయలేదని, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను



మోసం చేశారని విమర్శించారు. రైతు బంధు రెండు పంటలకు నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రమోద్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస రావు, గ్రామాల ఇన్చార్జిలు ఇనపల్లి శ్రీను,వెంకట్ రెడ్డి, సోమలింగం కుమారస్వామి, కాలు నాయక్,గణేష్,గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఎన్కెపల్లి గ్రామంలో ఉద్రిక్తత

- మా భూమిని దౌర్జన్యంగా అక్రమిస్తున్నారని రైతుల ఆరోపణ
- కాపాడుతానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ కాటేస్తోంది పేదల బతుకులో చీకటి నింపుతుంది
- ఆదుకుంటానని చెప్పి ఆగం చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- రైతులకు బీజేపీ పార్టీ మద్దతు, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంని కలిస్తాం
- బీజేపీ నేత, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం
- 12 సంవత్సరాలు కబ్జా లో ఉంటే పట్టాదారు అవుతారు అలాంటిది ఈ రైతులు 70 సంవత్సరాలు గా వ్యవసాయం చేస్తున్నారు వారి నుండి భూమిని లాక్కోవడం దారుణం

**మొయినాబాద్ మున్సిపాలిటీ, జూలై 7(వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని, యెన్కెపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 180లో ఉన్న 99.14 గుంటల రైతుల భూమిని రైతులు 70 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అయితే ఈ భూములు ప్రభుత్వం ఎలాంటి సమాచారం లేకుండా లాక్ చేసి, పోలీసుల సహాయంతో బలవంతంగా ఆక్రమించడానికి ప్రయత్నించడంపై గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి సోమవారం ఉదయం అధికారులు జెసిబి యంత్రాలతో భూమిలోకి ప్రవేశించి రైతులకు తెలియకుండానే పనులు



ప్రారంభించారు. ఈ దృశ్యాన్ని గమనించిన రైతులు సంఘటితంగా అక్కడకు చేరుకొని, జెసిపిని అడ్డగించి పనులను ఆపే ప్రయత్నం చేశారు. అయితే, రైతులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయి. రైతుల భూమిని వారి అనుమతి లేకుండా ఆక్రమించడమేకాక, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై బలప్రయోగం చేయడం తీవ్రంగా ఖండించదగినది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మరియు స్థానిక ఎమ్మెల్యే గారు ఈ ఘటనపై స్పందించి, రైతులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, బాధిత రైతులు గట్టిగా కోరుతున్నారు.

అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.రైతులకు




బీజేపీ పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుంది అని త్వరలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం ని కలిస్తాం బీజేపీ నేత, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అన్నారు

12 సంవత్సరాలు కబ్జాలో ఉంటే పట్టాదారు అవుతారు అలాంటిది ఈ రైతులు 70 సంవత్సరాలు గా వ్యవసాయం చేస్తున్నారు. వారి నుండి పోలీసులతో బెదిరించి భూములు లాక్కోవడం దారుణం ఆయన అన్నారుకార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి భీమేందర్ రెడ్డి గరుగు రాజు ముదిరాజ్ ప్రభాకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మీరు ఏలినకాడికి చాలు.. ఎగరేస్తాం బిజెపి జెండాను

**బిజెపి నాయకులు బండమీది కిరణ్**

**స్థానిక ఎన్నికల్లో సమరానికి సై అంటున్న బిజెపి యువత**

**హిందూ ధర్మాన్ని కాపాడుదాం**

**గ్రామ సపరిపాలన ఉండే విధంగా చేస్తాం**

**గ్రామానికి మొట్టమొదటి పౌరుడు గ్రామ సర్పంచ్**

**మోడీ నాయకత్వంలో అన్ని గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం**



**సంస్థాన్ నారాయణపురం వార్తావేదిక సూర్య జులై 7:** రాబోయే రోజులలో హిందూ ధర్మాన్ని కాపాడుతూ బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బలపడుతున్న తరుణంలో కొన్ని రాజకీయ శక్తులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పండిన రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు మోడీ ప్రవేశపెడుతున్న పథకాలను అందరికీ అందించిన చరిత్ర కేవలం బిజెపి పార్టీకే దక్కిందని బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ..

ప్రజా సమస్యలపై స్పందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పరిచే నాయకుని స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించి గ్రామ సేవకునిగా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిలిచిన వాళ్లే నీతి నిజాయితీ నియమాలకు కట్టుబడి ఉన్న నాయకులను ఎన్నుకుందాం.

విద్యావంతులను మేధావులను స్థానిక సంస్థ ఎన్నికలలో గెలిపించుకోవాలి ముందుండి నిలబడి సమస్యలను పరిష్కరించే దిశలో పనిచేస్తున్న వ్యక్తిని గుర్తించి గ్రామాలలో పారిశుధ్రం మంచినీటి సమస్య వీధి దీపాల సమస్య ఉత్తమ గ్రామపంచాయతీ అభివృద్ధి పరిచే విధంగా ప్రజల కోసం శ్రమిస్తూ పనిచేసే నాయకులను గ్రామీణ ప్రాంత యువకులు మహిళలు మేధావులు ఆలోచించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేసినట్లయితే గ్రామాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ముందుకు వస్తున్న యువతరానికి సహకరించాలి

నిరక్షరాశులను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే నిధులు విధులు ఏం చేయాలో తెలియదు పేరుకు మాత్రమే సర్పంచిగా హెూదా అనే చెప్పుకునే వారు ఇంకా మన గ్రామంలోనే ఇప్పటికీ ఉన్నారు ప్రజా సమస్యల పక్కనపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఇతర ప్రాంతాలలో ఉండి నివసించే వ్యక్తులను గెలిపించు కున్నట్లయితే ప్రజల కష్టాలను ప్రజల కన్నీళ్లను పరిష్కరించే ప్రయత్నించరు వాటి పరిష్కారం కోసం స్థానికంగా ఉండే వ్యక్తులను గ్రామ స్థాయి ఎన్నికలలో స్థానిక అభ్యర్థులను గెలిపించుకోవాలి.

ఓట్ల కోసం ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ప్రలోభాలకు గురికాకుండా మద్యం డబ్బు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పంచినంత మాత్రాన ఎన్నికల్లో సరైన అభ్యర్థి చూసి గెలిపించుకుంటారని అన్నారు స్వార్థపూరిత రాజకీయాల కోసం వారికున్న డబ్బు పెట్టుబడి పెట్టి ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని కొన్ని పార్టీలు ఇప్పటినుండి జోరుగా ప్రచారం కొనసాగుతున్నాయి గ్రామ అభివృద్ధి సౌకర్యం విద్యార్థులను మహిళలను ప్రోత్సహించి గ్రామాలలో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించే నాయకున్ని ఎన్నుకుందాం గ్రామానికి వచ్చే నిధులను గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాలి కానీ అధికార అహంకారంతో ఉండి ప్రజలను మోసం చేయొద్దని కోరారు గ్రామానికి.

మొట్టమొదటి పౌరులుగా గ్రామ సర్పంచి ఉంటాడు గనుక అన్ని రాజకీయాల పార్టీలను అందర్నీ కలుపుకొని పోయి గ్రామసభల ద్వారా చర్చించి గ్రామ కమిటీలు. మహిళా సంఘాల కమిటీలను యువజన సంఘాల కమిటీలను .ఎప్పటికప్పుడు వాళ్లకు ప్రోత్సహించినట్లయితే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది. గ్రామ సీమలే మన దేశానికి మన రాష్ట్రానికి గ్రామాలు పట్టుకొమ్మ లాంటిది అన్నారు.

మండలంలోని 31 గ్రామపంచాయతీ పరిధిలో గల వివిధ రాజకీయ నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రతి ఒక్కరు ఆలోచించి గ్రామ అభివృద్ధికి సహకరించేటువంటి వ్యక్తులను గెలిపించుకుందాం.

ప్రభుత్వాల నుండి వచ్చే ఆదాయ వనరులు గాని పథకాలు గాని ప్రజలకు అందే విధంగా ప్రయత్నం చేయాలి ఓట్లు వేసే యంత్రంగా వాడుకొని వాళ్ల సమస్యలను తీర్చే లేకపోతే ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన గుణపాఠం చెప్తారని అన్నారు మోడీ సర్కార్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా సమానమైన హక్కులను కల్పిస్తూ రిజర్వేషన్ మరియు మోడీ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నారు. రాబోయే ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అత్యధిక సంఖ్యలో గెలిపించాలని తెలిపారు

## కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం వైఖరి నిరసిస్తూ

# ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**- ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్**

**మోత్కూరు, జూలై 7(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు

సోమవారం నాడు మోత్కూరులోని కె.ఆర్. భవన్ లో ప్రజా సంఘాల ముఖ్య నాయకులు సమావేశంలో ఇమ్రాన్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల, రైతుల దాడి తీవ్రతరం చేసిందన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మిక వర్గాన్నీ తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ సంస్థలకు అప్పనంగా అప్ప చెప్తున్నారని ఆరోపించారు. సామాన్య ప్రజలపై భారం మోపుతూ కార్మిక సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.. మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కూడా హరించి 12 గంటల పని దినాన్ని అమల్లోకి తేవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.




ఒకప్పుడు ఏడుగురుతో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కును హరించి యూనియన్ ఏర్పాటును అడ్డుకుంటున్నారని, గతంలో సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నెలకు 26,000 రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఇమ్రాన్ డిమాండ్ చేశారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన టెలికం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్ డిపార్ట్మెంట్ లను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దానికి ప్రజలు, కార్మికులంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న నిత్యవసర ధరలను అరికట్టాలని, సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఏ నిత్యవసర వస్తువు కొనాలన్నా విపరీతంగా ధరలు పెరిగాయని ధరలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.

జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని జయప్రదంచేయాలని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య,సిపిఐ మండల కార్య దర్శి అన్నెపు వెంకట్, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి జంగ నర్సయ్య,, సివిల్ సప్లై హమాలీ యూనియన్ అధ్యక్షులు పురుగుల రవి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగుళ్ళ శేఖర్ రెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు యువత సిద్ధం కావాలి

**- చిలక రాజు కాంగ్రెస్ యువజన నాయకులు**

**నియోజకవర్గ ప్రజలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రావడం గొప్ప వరం.**

**అభివృద్ధి ప్రదాత రాజ్ గోపాల్ రెడ్డి కి అడుగడుగునా నీరాజనాలు**

**రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం**

**అభివృద్ధి లక్ష్యంగా సైనికులమై పని చేస్తాం**



**సంస్థాన్ నారాయణపురం, జూలై 7(వార్త వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గ ప్రజలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గాన్ని అంచలంచలుగా అభివృద్ధి పరుస్తూ మునుగోడు ప్రజల సమస్యలను తీర్చుటకు ముందుకు వచ్చిన వ్యక్తి రాజ్ గోపాల్ ఒక వరంగా ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి ఆ మహానేతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ మునుగోడు మరింత అభివృద్ధి పరచాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతూ ఎన్నికలలో విజయభేరిని మోగించాలని యువజన కాంగ్రెస్ నాయకులు చిలకరాజు రాజు సమావేశం సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా అర్హులైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు రేషన్ కార్డులు. ఇండ్లను. ఇండ్ల స్థలాలను. ఇవ్వకుండా కాలయాపన చేసి వారి యొక్క స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రజలను వాడుకున్నారు తప్ప ఏ ఒక్క మధ్యతరగతి కుటుంబానికి ఇచ్చిన చరిత్ర లేదని తెలిపారు.

రేవంత్ రెడ్డి సర్కారు బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలను నెరవేర్చాలని సంకల్పంతో ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇల్లు. ఉచిత కరెంటు. ఫ్రీ బస్సు 500కే గ్యాస్ రైతు భరోసా అంచెలంచలాగా పరిష్కరించే దిశలో ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

అదేవిధంగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను అన్వేషిస్తూ పరిష్కారం చూపుతున్న వ్యక్తి రాజ్ గోపాల్ రెడ్డి అని అన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని దృఢ సంకల్పంతో తనకు వచ్చిన నిధులనుండి అభివృద్ధి పరుస్తూ సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలు నిత్యవసర వస్తువులు తల్లి తండ్రి లేని అనాథ పిల్లలకు విద్య వైద్యంతో పాటు వివాహానికి కావలసిన సామాగ్రిని అందిస్తూ వారికి ఆదర్శంగా అండగా నిలిచారు.

గ్రామీణ ప్రాంతాలలో అసౌకర్యంగా ఉన్న రోడ్లను . చెరువుకుంటలను వీధి దీపాలను గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు పాఠశాలలకు బుక్స్ మెటీరియల్స నియోజకవర్గం లోని మూతబడ్డ పాఠశాలలను తెరిపిస్తూ విద్యా అందుబాటులో ఉండే విధంగా ప్రతి పేద విద్యార్థి విద్యను అభ్యసించాలని ప్రతి గ్రామపంచాయతీలలో తనే స్వయంగా వెళ్లి పరిశీలన చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు శ్రమించినట్లయితే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలోనే అగ్రస్థానంలో ఘన విజయం సాధిస్తుంది. రైతంగ సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేయించి మునుగోడు చండూరు నాంపల్లి మర్రిగూడెం సంస్థాన్ నారాయణ పురం చౌటుప్పల గట్టుప్పల ప్రాంతాలలో బీడు భూములలో సాగునీటి సమస్య పరిష్కరించేందుకు గతం రెండు మూడు నెలల క్రితం ఇంజనీర్లతో సర్వేలు నిర్వహించి. రాచకొండ ప్రాంతంలో ప్రాజెక్టును నిర్మాణం చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కృష్ణా జలాలను అందించినట్లయితే మునుగోడు నియోజకవర్గ బీడి భూములు పంట భూములుగా మారి సస్యశ్యామలంగా పాడి పంటలతో ఉంటుందని అన్నారు.

## కార్మిక కర్షక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**- వ్య.కా.సం.జిల్లా అధ్యక్షులు యాదగిరి**



**మోత్కూరు,జూలై 7(వార్త వేదిక సూర్య):** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయ కత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను, కార్పోరేట్ అనుకూల,మతోన్మాద చర్యలకు పాల్పడుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అన్నారు. సోమవారం మోత్కూరు పట్టణ కేంద్రంలో వ్యవసాయ కూలీల సమావేశమైయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాల్లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. కార్మిక వర్గం అనేక పోరాటాల ఫలితంగా లేబర్ కోడ్ లు అమలుకు ఆలస్యం అయినా ప్రస్తుతం వాటిని అమలు చేసి కార్మిక వర్గం హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. 2025 బి26 బడ్జెట్లో కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుగుణంగా కేటాయింపులు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ బడ్జెట్లో సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టిందన్నారు. సామాన్యులపై బారం మోపి, కార్పొరేట్ గుత్త సంస్థలకు, పెట్టుబడుదారులకు 5వేల కోట్లు రాయితీ ప్రకటించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి, నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలు పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కార్మిక వర్గం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర శాసన చట్టం చేయాలని యాదగిరి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుక వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచ కొండ రాములమ్మ, వ్యవసాయ కూలీలు మెతుకు అంజయ్య, తీగల సావిత్రమ్మ, గుండు లక్ష్మి, బొల్లు రంగమ్మ, జి నవనీత, వల్లాల అనసూయ, శోభ తదితరులు పాల్గొన్నారు.







# మతాలకతీతంగా మొహరం పండుగ

**సంస్థాన్ నారాయణపురం,జూలై 7(వార్త వేదిక సూర్య):** 6మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల పండుగ వారం రోజుల పాటు కొనసాగింది. హిందూ ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా భక్తి శ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకొన్నారు. జనగాం గ్రామంలో కొన్ని సంవత్సరాల తరువాత పీర్ల పండుగ జరపడంతో గ్రామంలో మొహరం పండుగ పూర్వ వైభవం వచ్చింది అని గ్రామస్తులు ఆనందోత్సావాలతో భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి మలీజా, మటికలతో ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆశర్ ఖాన వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్దసంఖ్యలో భక్తులు అలావ్ చుట్టుగా చిందులు తొక్కుతూ అసోయ్ దూలా అంటూ దులా ఆడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రందాకా పీర్లను ఎత్తుకొని ఆటలాడారు. పీర్ల పండుగ సందర్భంగా గ్రామంలోని పిల్లలు వివిధ రకాల వేషధారణలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆదివారం రాత్రి పీర్లను ఊరి చివరలో ఉన్న బావిలో నిమజ్జనం చేశారు. అనంతరం అల్విధ పాటలతో ఆషర్ ఖానాకి తిరుగు ప్రయాణం అయ్యారు. దీంతో వారం రోజులుగా కొనసాగిన పీర్ల పండుగ ఆదివారం ముగిసింది. ఈ వేడుకలలో గ్రామ ప్రజలు,ముస్లీం సోదరులు మహమ్మద్ ఉస్మాన్,మహ్మద్ ఖాదర్,మహ్మద్ కా,సలీం,కైసర్,అహ్మద్ పాషా ఏజాస్,జమీల్, మునీర్, ఖాసీం అఖిల్,ఆదిల్, గ్రామ పెద్దలు బెల్లంకొండ స్వామి,ఐతరాజు మల్లయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళు అన్ని వృత్తి దారులకు జీవనోపాధి

**వ్యాపారులకు సిరులపంట**

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెల్పిన బత్తిని ఉప్పలయ్య గౌడ్**



**ఆత్మకూరు (ఎం), జూలై 07 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఇందిరమ్మ ఇండ్లు అన్ని వృత్తిదారులకు వ్యాపారస్తులకు జీవనోపాధి కలిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు తెల్పిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్. అనంతరం ఆయన మాట్లాడుతూ..

ఆరు పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకం పేదలకు వరం ఈ ఇందిరమ్మ ఇళ్ల వల్ల ఎన్నో కుటుంబాలకు ఉపాధి అవకాశాలు వస్తున్నాయి తాపీ మేస్త్రీలకు,రోజువారి హమలి కూలీలకు,సిమెంట్ స్టీల్స్ వ్యాపారస్తులకు, బండ రాళ్లు కొట్టే వడ్డెర కులస్తులకు,తలుపులు కిటికీలు దర్వాజాలు చేసే వడ్రంగిలకు,కరెంట్ ప్లంబింగ్ ఇసుక కంకర టైల్స్ ద్వారా జీవనోపాధి పొందే కూలీలకు వ్యాపారులకు,ఇటుకల బట్టిలో వ్యాపారులకు బట్టిలో పని చేసే ఇతర రాష్ట్రల కూలీలా వారికుడా జీవనోపాధి దొరకడం ఇందిరమ్మ ఇళ్ల ద్వారా కొన్ని కుటుంబాలు బాగుపడటం ఉపాధి కల్పించి వారికి కుటుంబాలకు భరోసా గా నిలుస్తున్నందున ముందు ముందు కూడా ఇందిరమ్మ ఇళ్ళు అర్హులైన నీరు పేదలకు ఇస్తూ మరిన్ని కుటుంబాలకు జీవనోపాధి కల్పించినందుకు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హరితహారం

**భూదాన్ పోచంపల్లి, జూలై 7 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2, ఆధ్వర్యంన హరితహారం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ మాట్లాడుతూ మానవ మనుగడ కోసం విరివిగా




మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు. ఆకుపచ్చని తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకుడు హరి ప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వి.జ్యోతి, డి. సాయి వర్ధన్, అధ్యాపకులు చందన, శ్రీదేవి, శివశంకర్, స్వాతి, రేణుక దేవి, వెంకటేశ్వర్లు, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

**- మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూలై 7(వార్త వేదిక సూర్య):** బి ఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు . సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ మండల నాయకుడు అందెల హరీష్ యాదవ్ తండ్రి అందెల బాలయ్య దశదిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు . ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , మాజి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి , గ్రామ శాఖ అధ్యక్షులు ప్యా ట చంద్రశేఖర్ , నాయకులు సామ రవీందర్ రెడ్డి, బంధారపు సుమలత లక్ష్మణ్ గౌడ్, చిలువేరు బాల నరసింహ, మునుకుంట్ల బాలచంద్రం, దుర్గం నరేష్, చిల్లర జంగయ్య , సార బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నేతాజీ యువజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించిన మధు ముదిరాజ్

**ఆత్మకూరు (ఎం), జూలై 07 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన నేతాజీ యువ జన మండలి అధ్యక్షులు దొంతర బోయిన మురళి క్రిష్ణ ముదిరాజ్, కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి కార్యవర్గ సభ్యులను పలారం బండి బండారి మధు ముదిరాజ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూడిద శేఖర్,అరే వెంకన్న, ఎల గందుల మహేష్,చిత్తర్ల అనిల్,గడ్డం నరేష్,కిరణ్,సుభాష్ రెడ్డి,మల్లికార్జున్,శివాజీ, వెంకటేష్,చింటూ, ఎం.నరేష్ నేతాజీ యువజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వర్షాలు కురవాలని.. మహిళలు బసవ లింగేశ్వర స్వామి ఆలయం చుట్టు కాముడు

**మోత్కూరు, జూలై 07 (వార్త వేదిక సూర్య)**

మోత్కూరు మండలం పాటిమాట్ల గ్రామంలో సోమవారం బుజిలాపురం గ్రామ శివారు ప్రాంతమైన పొట్టి గుట్ట మీద జల బసవ లింగేశ్వర స్వామి ఆలయం చుట్టు పాటిమట్ల గ్రామ మహిళలు చుట్టూ కాముడు ఆటలు ఆడి, పాటలు పాడుతూ ఆ



ఆలయానికి జలాభిషేకం చేశారు. అనంతరం వరదపాశం ఆరగించారు.ఈ కార్యక్రమంలో రచ్చ రజిని, రాచకొండ శోభ, బండ అరుణ, దొండ రజిత, చెలగోల లక్ష్మి, తీగల జయమ్మ, కొత్తోజు రాజేశ్వరి, శ్యామల, పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

**మోత్కూరు, జూలై 07 (వార్త వేదిక సూర్య):**

తడి, పొడి, హానికరమైన చెత్తను వేర్వేరు చేసి. మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని మున్సిపల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ అన్నారు. సోమవారం నాడు



వందరోజుల ప్రణాళికలో భాగంగా పదో వార్డు పరిధిలోని కాశవాడ కాలనీలో మున్సిపల్ అధికారులు తడి, పొడి, హానికరమైన చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ వీరస్వామి, వార్డు అధికారి మహేష్ ఆర్.పి. పారిశుద్ధ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నీటి సమస్య తీర్చిన ప్రభుత్వ విప్

**మోటకొండూరు /వార్తా వేధిక సూర్య :**

మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామంలో బోర్లు మరియు మీటర్లు చెడిపోవడంతో గ్రామంలో నీటి సమస్య ఉండడంతో. ఈ సమస్యను మాజీ సర్పంచ్ పైళ్ళ వినోద సుధాకర్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువెల్లగా ఎమ్మెల్యే సమస్యను వెంటనే పరిష్కరించి బోర్లు వేయించడం జరిగింది... ఈ సమస్యకు వెంటనే స్పందించి గ్రామ ప్రజల దాహం తీర్చిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య కి గ్రామ మాజీ మాజీ సర్పంచ్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆత్మ లింగేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

**పెద్ద శంకరంపేట, జూలై 7(వార్త వేదిక సూర్య):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గల గొట్టుముక్కల లోని ఆత్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆత్మ లింగేశ్వర స్వామికి అభిషేకాలు పూజలు చేసి ప్రజలందరూ బాగుండాలని ఆ దేవదేవుని వేడుకున్నారు అలాగే మాజీ ఎంపిటిసి బోండ్ల దత్తు కూతురు పుట్టినరోజు సందర్భంగా చిన్నారికి శుభాశీస్సులు అందించి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మి రమేష్, గొట్టి ముక్కుల మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్, బూత్కూరి సుభాష్, చంద్రకాంత్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# బీసు సోములు ఆశయాలను ప్రతి ఒక్కరూ కృషి చేయాలి :సి.పి.ఐ

**మోత్కూరు, జూలై 7(వార్త వేదిక సూర్య):** పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన సిపిఐ జిల్లా మాజీ నాయకులు దివంగత బీసు సోములు గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ,చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశి కంటి లక్ష్మీ నర్సయ్య లు అన్నారు. ఆదివారం నాడు భీసు సోములు 8వ, వర్ధంతి సందర్భంగా సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆయన స్తూపం వద్ద పాశికంటి లక్ష్మీ నర్సయ్య సీపీఐ జెండా"ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి దామోదర్ రెడ్డి, లక్ష్మీ నర్సయ్యలు ముఖ్య అతిదులుగా పాల్గొని మాట్లాడుతూ సోములు పేదరికంలో జన్మించి భారత కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితుడై విద్యార్థి,యువజన సంఘం నాయకులుగా ఎదిగి అనేక పోరాటాలు నిర్వహించి సీపీఐ జిల్లా నాయకునిగా, గీత పని వారల సంఘం రాష్ట్ర కమిటీ



సభ్యునిగా ఎదిగారని అన్నారు. సీపీఐ పార్టీ కోసం నిరంతరం శ్రమించిన ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.సోములు అకాల మరణం సీపీఐ పార్టీకి తీరని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఇమ్రాన్ సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి పులకరపు మల్లేష్ ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ళ శేఖర్ రెడ్డి, ఏఐటియుసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య , పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిన ఉప్పలయ్య బీసీ సంఘం మండల నాయకులు పెండెం వెంకటేశ్వర్లు, బత్తిని శ్రీనివాసులు, పురుగుల రవి, కాంబోజు విశ్వనాథం, గౌడుగు శ్రీను, మల్లె బోయిన బుచ్చయ్య, తాడూరు లక్ష్మీ నర్సయ్య, అన్యపు కిష్టయ్య, సోములు సతీమణి బీసు సుగుణమ్మ కుటుంబ సభ్యులు శోభ ,మల్లేష్., తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే : ఏబిసిడి వర్గీకరణ

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శ్రీ రాములు మాదిగ

**మోత్కూరు, జూలై 07(వార్త వేదిక సూర్య):** ఎస్సీ వర్గీకరణలో తమ సామాజిక వర్గానికి అన్యాయంపై గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో పాటు కేంద్ర ప్రభుత్వం వర్గీకరణకు సహకరించాయని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కూరెళ్ల శ్రీరాములు అన్నారు. సోమవారం నాడు మోత్కూరు లోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంఘం జెండాను శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్



చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమమే ఊపిరిగా నిరంతరం శ్రమించి తమ న్యాయమైన సమస్యను పరిష్కారం దారి చూపిన కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.


ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల్లి వినోద్ మాదిగ, జిల్లా మాజీ కార్యదర్శి పల్లె బిక్షం మాదిగ, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మెంట నగేష్, సేర్వో నెట్ వర్క్ జిల్లా అధ్యక్షులు ఎర్రవెల్లి నర్సయ్య, స్థానిక నాయకులు గజ్జెల్లి మహేష్, వడ్డేమాన్ జగన్, కూరెళ్ల యాదగిరి, వస్తాపుల కృష్ణ, చంద్రయ్య, వెంకన్న, కిష్టయ్య, నిలిగొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడుగుకో గుంత.. పాలకులకు లేదు చింత?

### గుంతలమయంగా అమ్మనబోలు రోడ్డు

**మోటకొండూరు/ వార్తా వేధిక సూర్య:** రోడ్డుపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అప్రమత్తం కాకపోతే అంతే సంగతి. మోట కొండూరు మండలంలోని అమ్మనబోలు గ్రామ పొలిమేర నుండి గ్రామానికి వెళ్ళే దారి ఎంత అధ్వానంగా తయారైందో చెప్పనక్కర లేదు. గోతులు పడ్డ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్ళే పరిస్థితికి వచ్చింది. ద్విచక్రవాహనమే వెళ్లలేని ఈ రోడ్డులో ఆలేరు, భువనగిరికి వెళ్ళే బస్సులు కూడా ఈ రోడ్డులోనే గ్రామానికి వస్తూ వెళ్తుంటాయి. రోడ్డు సరిగ్గా లేకుంటే ఆ వచ్చే రెండు బస్సులు కూడా ఆగిపోయే అవకాశం ఉండడంతో గ్రామంలో ఉన్న సామాన్య ప్రజలు, కాలేజీ వెళ్ళే విద్యార్థులు పట్టణాలకు వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. ఈ దారిపై, రేయింబవళ్లు గ్రామప్రజలు, రైతులు, వాహనదారులు నిత్యం రాకపోకలు సాగిస్తారు. ఏ మాత్రం వర్షం కురిసినా గోతుల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. రోడ్డంతా చిద్రమవడంతో పాటు ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక వాహనాలపై ప్రయాణించే వారు రాకపోకలకు ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. ఇంత అధ్వానంగా రోడ్డు ఉన్నా కూడా పట్టించుకునే వారే కరువయ్యారు. ఎన్నికలు వస్తే రోడ్ల దుస్థితి ఎలా ఉన్నా కూడా పడుకుంటూ లేసుకుంటూ ప్రజల దగ్గరకువచ్చి ఓట్లను అడుక్కుంటారు. ఇప్పుడు ఇది మీ ఊరు కాదు నా ఊరుగా భావించి మన గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతాం అని ఎన్నో మాటలు చెప్పి ఓట్లు వేసుకొని గెలిచాక ఊరు ముఖం





కూడా చూడని పరిస్థితి ఉంది నేడు. గత పాలకులది, నేటి పాలకులది అదే తంతు. ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కానీ గ్రామ అభివృద్ధి మాత్రం శూన్యంలో మునిగి తేలుతుంది. కనీసం ఉన్న రోడ్డుకైనా కూడా మరమత్తులు చేసే పాపాన పోవట్లేదు. ఆ ఆలోచన కూడా సంబంధిత అధికారులకు కానీ పాలించే పాలకులకు కానీ రావట్లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డుని బాగు చేయించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ఆత్మకూరు (ఎం), జూలై 07(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలను మండల కేంద్రం, మొరిపిరాల, కూరెళ్ల, పల్లెర్ల, పల్లెపహాడ్, సింగారం తదితర గ్రామాల్లో ఎమ్మార్పియస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడులకను, ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మలను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదినాన్ని కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జులై 07, 1994న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో ఏర్పడి దేశ వ్యాప్తంగా విస్తరించి 31 ఏళ్లు పూర్తి చేసుకున్నందున అంతే కాకుండ



ఒక్కప్పుడు కులం పేరు చెప్పుకోవడానికి సిగ్గు పడే దళిత, గిరిజన, బహుజన జాతులు తమ తమ కులాన్ని పేరు చివరన పెట్టుకొని ఆత్మగౌరవంగా చెప్పుకొనే స్థాయికి తీసుకువచ్చిన ఘనత మందకృష్ణ మాదిగ దే అని ఎమ్మార్పీఎస్ ఒక్క కుల సంఘమై ఏర్పడి ఎన్నో రాజీలేని పోరాటాలు చేసి ఏ రాష్ట్రంలో లేని పథకాలను సాధించి పెట్టింది ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగుల పెన్షన్లు, వృద్ధులు, వితంతుల పెన్షన్లు, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పరిరక్షించడం, ఎస్సి ఎస్టీల ఉద్యోగ రంగాలలో ప్రమోషన్ ఇవన్నీ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం వల్లనే అమలవుతున్నాయని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏప్రిల్ 14, 2025న రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం వల్లనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,ముప్పిడి స్వామి మాదిగ,గట్టు రాజు మాదిగ, కొంగరి విద్యాసాగర్ మాదిగ,కూరెళ్ల యాదయ్య మాదిగ, కూరెళ్ల రవి మాదిగ, వేముల అర్జున్ మాదిగ, ఇంద్రపల్లి సాయి బైండ్ల, ముప్పిడి రవి మాదిగ, ముప్పిడి స్వామి మాదిగ, ముప్పిడి శంకర్ మాదిగ, ముప్పిడి మహేష్ మాదిగ,గట్టు శ్రీరాములు మాదిగ, మామిడి అనిల్ మాదిగ,ముప్పిడి ప్రవీన్ మాదిగ,ముప్పిడి సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జీవో 282 ప్రతుల దగ్ధం

**రామన్నపేట, జూలై 07(వార్త వేదిక సూర్య):** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని సవరించి పది గంటలగా మారుస్తూ తీసుకొచ్చిన లేబర్ కోడ్ ను బలపరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ జూలై 5వ తేదీన జీవో 228తొ ఆ చట్టాలను రాష్ట్రంలో అమలు చేయడం కార్మికుల శ్రమ దోచుకోవడమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. సిపిఎం, సిఐటియు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవో ప్రతులను స్థానిక సుభాష్ సెంటర్లో దగ్ధం చేసి నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటల చట్టాన్ని సవరిస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రజాస్వామిక లేబర్ కోడ్ ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కార్మిక వ్యతిరేక చర్యని అన్నారు. ఇప్పటికే పెట్టుబడిదారుల స్వలాభం కోసం శ్రమదోపిడి చేస్తూ ఎక్కువ పని చేయించుకుని తక్కువ జీతాలు ఇస్తున్న తరుణంలో పనిగంటల పెంపుదల ఎవరికి ఉపయోగమని అన్నారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కాంగ్రెస్ అనుబంద సంఘాలైన కార్మిక సంఘాలు కూడా పాల్గొంటున్న తరుణంలో ఇలాంటి చట్టాలను రాష్ట్రంలో అమలు చేయడం బిజెపి ప్రభుత్వం అవలంబించే కార్మిక విధానాలకు అనుకూలంగా వ్యవహరించడమే అని అన్నారు. వెంటనే జీవో 282 ను రద్దుచేసి పనిగంటలను ఎనిమిది గంటలకు కొదించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకటరెడ్డి,



సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, గాదె నరేందర్ నీల అయిలయ్య,పాల్వంచ జగతయ్య,మేడి గణేష్, బర్ల బాబురావు,బాండ్లపల్లి సత్యం, గుండాల ప్రసాద్, గుండాల నరేష్, వేముల మల్లేశం, మిర్యాల భాస్కర్,గంటపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్, గుణగంటి మల్లేశం, గట్టు జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల స్కీంలో కాంగ్రెస్ నాయకుల స్కాంలు

### - మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట,జూలై 07(వార్త వేదిక సూర్య):** ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ నాయకులు స్కాంలకు తెరలేపారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గారు ఆరోపించారు, సోమవారం రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో పార్టీ కార్యకర్త పరామర్శ అనంతరం పల్లివాడ గ్రామంలో ఆయన మాట్లాడారు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క పథకం అమలు చేసింది లేదు, ఒక్క ప్రాజెక్టు కట్టింది లేదు కానీ నెలకు ఏకంగా 10 వేల కోట్లు అప్పులు చేస్తూ రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మొస్తున్నడని ఫైర్ అయ్యారు.

పథకాల పేరిట కాంగ్రెస్ నాయకులు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపించారు, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు



మంజూరు చేశారని, లబ్ధిదారుల్లో అర్హులు కాకుండా కాంగ్రెస్ నాయకులే ఉన్నారని ఆరోపించారు, రైతులకు రైతు బంధు, రైతు భీమా ఆపేశారని చివరకు ఎరువులు కూడా లేకుండా చేసి రైతుల ఉసురు పోసుకుంటున్నారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేష్, నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ కొండూరు శంకర్, వలిగొండ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్, మునిపంపుల మాజీ ఎంపిటిసి గాదె పారిజాత, జనంపల్లి మాజీ ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు, సూరారం మాజీ ఎంపిటిసి దోమల సతీష్, మునిపంపుల గ్రామశాఖ అధ్యక్షులు మామిళ్ల అశోక్, నాయకులు ఉడతల శ్రీనివాస్, దోగిపర్తి జానకిరాములు, మామిడి పాండురెడ్డి, ఎడవెల్లి భిక్షం, ఎండి అమేర్, జాడ సంతోష్, ఆవుల శ్రీధర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.




## త్యాగనిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం

**-ఈ పవిత్ర మొహర్రం పర్వదినం శాంతి, సౌభాగ్యం, మత సామరస్యం వెల్లివిరియాలి**

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య): త్యాగనిరతికి, సహనానికి ప్రతీక మొహర్రం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి కొండమల్లెపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామంలో మొహర్రం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు, హిందువులు కలిసి నిర్వహించే 'పీర్ల' ఊరేగింపు తెలంగాణ ప్రజల మధ్య సఖ్యతను, ఐక్యతను, గంగా–జమునా తెహజీబ్‌ను చూపే సందర్భం అని ఆయన అన్నారు. ఈ పవిత్ర మొహర్రం పర్వదినం శాంతి, సౌభాగ్యం, మత సామరస్యం వెల్లివిరియాలి అని ఆయన కోరారు.







ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ పల్లా ప్రవీణ్,బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,మారం రవీందర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి, వేముల రాజు,ఇస్లావత్ అభిషేక్, రమావత్ రమేష్, రమావత్ తులసీరాం, అర్వపల్లి నర్సింహ, రావుల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ లింగం, గ్రామ శాఖ అద్యక్షులు లాలయ్య, పెద్దిశెట్టి సత్యం, షేక్ ఇస్మాయిల్, రమావత్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య):

దేవరకొండ నియోజకవర్గం దళిత నాయకుల ఆధ్వర్యంలో శ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా దళిత నాయకులు పొట్ట సుగుణయ్య మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ, పద్మశ్రీ అవార్డు



గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు జననేత మందకృష్ణ మాదిగ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారు దళితుల రిజర్వేషన్ కోసం 30 ఏండ్లు అలుపెరుగనిపోరాటం చేసిన నాయకుడికి వారు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వుండాలని కోరుతూ అందరి సమక్షంలో కేక్ కట్ చేసి సంతోషం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పండ్ల శ్రీను, పొట్ట విజయ్ కుమార్, పిట్ల వెంకులు, పొట్ట సాయిలు, మాస్టర్ శ్రీను, అశోక్, సందీప్, గుండాల వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ ప్రభుత్వ బాలుర ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య):

ఎమ్మార్పీఎస్ 31 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేసి ప్రాణాలు అర్పించిన నా మాదిగ అమరవీరులకు మొన్న జరిగిన వర్గీ కరణ మాదిగ జాతి అమరవీరులకు అంకితం తెలంగాణ రాష్ట్రంలో డబ్బులు కొట్టేవారికి చెప్పులు కుట్టేవారికి కుల వృత్తి పెన్షన్ రాష్ట్ర



ప్రభుత్వం అమలు చేయాలని మరియు రాష్ట్రంలో పరిశుద్ధ కార్మికులు ఎక్కువగా ఉన్నది దళితులే కాబట్టి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఆరోగ్య భీమ ప్రభుత్వం చేపట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొట్ట మురళి మాదిగ మాట్లాడారు రానున్న రోజుల్లో స్టేట్ కమిటీ ఏ కార్యచరణ తీసుకున్న దేవరకొండ నియోజకవర్గ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చందం పేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు మాదిగ దేవరకొండ మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ కుమార్ మండల నాయకులు తరి గోవర్ధన్ కుక్కల మల్లయ్య దర్శనం శివ అంకురి బిక్షమయ్య కుక్కముడి లక్ష్మయ్య అంజి సోను తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కార్యక్రమాలు

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య): ఉదయం 11:00గంటలకు దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. అనంతరం పెండ్లిపాకల రిజర్వాయర్ ముంపు(పత్య తండ) రైతులకు నష్టపరిహారం చెక్కులను అందజేస్తారు. మధ్యాహ్నం 12:30గంటలకు దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4:00గంటలకు ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలంలో ఉన్న భూమి సమస్యల పరిష్కారానికై అదనపు కలెక్టర్, ఆర్డీఓ మరియు ఇతర రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహిస్తారు అని ఎమ్మెల్యే క్యాంపు వర్గాలు తెలిపారు.



# చింతకుంట్ల గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం

**ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వాస్కుల శ్రీనివాస్**

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య):

ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం నాడు గౌరవ శ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కొండ మల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సొంత గ్రామం అయినటువంటి చింతకుంట గ్రామంలో మా జాతి బిడ్డలైన ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాలను నెమరు వేసుకుంటూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు అండగా ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ నాయకత్వాన్ని అందరూ ఏకభవించి పోరాటాల్లో అన్ని వర్గాల ప్రజలను వికలాంగులను కలుపుకొని అన్ని రాజకీయ పార్టీలను ఒక వేదికగా చేసి గత 31 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేసిన పోరాటాలను ప్రజలకు వివరిస్తూ ఆరోగ్యశ్రీ వికలాంగుల పింఛన్ వృద్ధాప్య పింఛన్ వితంతువుల పింఛన్ ఒంటరి మహిళల పింఛన్ సమాజంలో మహిళలపై జరుగుతున్నటువంటి అఘైత్యాలు ఆక్రమాలు గురి అయిన అభాగ్యులైన మహిళలకు అండగా ఎమ్మార్పీఎస్ ఉందని వివరిస్తూ అదే సమయంలో అన్ని వర్గాల ప్రజలు ఎంఆర్పిఎస్ కు సపోర్టుగా ఉన్నారని గుర్తు చేసుకుంటూ ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది . అందులో భాగంగా ఈరోజు పండ్లు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పంది శ్రీనివాసు రుద్రమ్మ గ్రామ శాఖ అధ్యక్షులు వసుకుల శ్రీనివాస్ పంది అంజయ్య పంది రామస్వామి పంది లక్ష్మయ్య పంది సాయిలు పంది అనిల్ పంది పెద ముత్యాలు ఎదుల బుచ్చయ్య ఎదుల అంజయ్య ఎదుల నాగేష్ పంది నాగేష్ పంది దుర్గమ్మ పంది వెంకటమ్మ ఎదుల మేరమ్మ మీనమ్మ







తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చిన్న అడిసర్లపల్లి దోన్యాల చెన్నారం గుమ్మడవెల్లి కొలుముంతలపాడు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జండాలు ఎగురవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నల్ల శ్రీకాంత్ జాంభవ్ నియోజవర్గ ఇన్చార్జ్**

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య):

దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలోని, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ విచ్చేసి మాట్లాడుతూ, ముందుగా అందరికీ ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భవ దినోత్సవం శుభాకాంక్షలు, ఒకప్పుడు మాదిగ అని చెప్పుకోవడానికి, భయపడడం, బాధపడడం, దుఃఖపడడం, కానీ ఈరోజు నేను మాదిగ అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను, దాని కారణం మందకృష్ణ మాదిగ అన్నగారు, 1994 జూలై 7న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, ప్రకాశం జిల్లా, ఇరుముడి గ్రామంలో, మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 20 మందితో మందకృష్ణ మాదిగ అన్నగారు స్థాపించడం జరిగింది. స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్ర అంతట వ్యాప్తించింది, అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వివిధ రాజకీయ పార్టీలు, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉండెను, ఎస్సీ కులాల్లో వెనుకబాటుతనాన్ని గురవుతున్నారని, విద్యా ఉద్యోగాల్లో వెనుక పడుతున్నారని, గ్రహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే, రామచంద్రన్ రాజు కమిషన్ ద్వారా 2000 సంవత్సరంలో రాష్ట్ర పతి ఆర్డినెన్స్ ద్వారా ఏబిసిడి వర్గీకరణ అమలు చేయడం జరిగింది. చేసిన నాలుగు సంవత్సరాలకే 2004లో మాల సోదరులు సుప్రీంకోర్టుకు వెళ్లి కొట్టివేపించినారు, ఎక్కడైతే కొట్టివేయబడ్డామో,



మళ్లీ 2024 లో భారత సుప్రీంకోర్టు ఉన్నత న్యాయస్థానం అన్ని రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చని, న్యాయమైన తీపి ఇవ్వడం జరిగింది, నాటి నుంచి నేటి వరకు ఒక్క మాదిగల సమస్యలే కాకుండా భారతదేశంలో అనేక రాజకీయ పార్టీలు పరిష్కరించాలని సమస్యల్ని, ఎమ్మార్పీఎస్ పరిష్కరించిందని మనం చెప్పవచ్చు. ఆరోగ్యశ్రీ కార్డు మంద కృష్ణ మాదిగ అన్న గారు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం పై చిన్నపిల్లలకు గుండె సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వంపై ఒత్తిడి ఆరోగ్యశ్రీ కార్డు అన్ని వర్గాలకు లభించుచున్నది, అలాగే వికలాంగుల గోస ఎవరు పట్టించుకోకపోతే, వికలాంగుల తరఫున హైదరాబాద్ నిజాం కాలేజీలోని పెద్ద ఎత్తున సభ పెట్టి, వాళ్ల హక్కులు, వాళ్ల రిజర్వేషన్లు, వారికి ఆసరా పింఛన్ పెంపుదల చేయాలని, కోరడం జరిగింది, అలాగే రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్యాచారాలు జరుగుతుంటే, ఢిల్లీ గడ్డపై గర్జించి తెలంగాణ రాష్ట్రానికి 30 ఫాస్ట్ ట్రాక్ కోర్టులో తెప్పించిన ఘనత మందకృష్ణ మాదిగ, ఈరోజు తెల్ల రేషన్ కార్డు అందరికి అందుబాటులో ఉన్నది, అంటే దానికి కారణం మందకృష్ణ మాదిగ అన్నగారు.

ఇలా సమాజంలో అనేక సమస్యలపై కొట్లాడి ముందుకు వెళ్తూనే, ఎస్సీ వర్గీకరణ సాధించుకుందాం, ఎస్సీ వర్గీకరణకు అన్ని విధాలుగా, సాహసకారాలు అందించినటువంటి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ, బిడ్డలకు ఎమ్మార్పీఎస్ అండదండలు ఎప్పుడు ఉంటాయని, తెలపడం జరిగింది. అనంతరం మందకృష్ణ మాదిగని గారి జన్మదిన సందర్భంగా, కేక్ కటింగ్ చేయడం జరిగింది, అనంతరం వృద్ధాశ్రమంలో, హాస్పిటల్లో, ఆహారం, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయులు, మతంగి జాన్, వంశీ, రమేష్, గణేష్, కిషోర్, తదితరులు ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# పీఏ పల్లి మండలం అంగడపేట స్టేజి వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ఎమ్మార్పీఎస్ ఉమ్మడి పీఏ పల్లి మండల వ్యవస్థాప అధ్యక్షులు మద్దిమడుగు శ్రీనివాస్ (హైటెక్)**

దేవరకొండ, జూలై 7(వార్త వేదిక సూర్య):

సోమవారంరోజు ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పి ఏ పల్లి మండలం అంగడిపేట స్టేజి వద్ద ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మార్పాక గోపాల్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప ఉమ్మడిక మండల అధ్యక్షులు మద్దిమడుగు శ్రీనివాస్ హైటెక్ ఉమ్మడి పీఏ పల్లి మండల అధ్యక్షులు పూలే మహేందర్ మాదిగ పీఏ పల్లి మాజీ సర్పంచ్ అమరావతి ముత్తయ్య బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతెం కరుణాకర్ ఎమ్మార్పీఎస్ అంగడిపేట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభు మద్దిమడుగు పెద్దులు మద్దిమడుగు చిన్న ఆడెపు సతీష్ పేర్వాల మాజీ ఎంపిటిసి పేర్వల వెంకటయ్య గ్యార ప్రశాంత్ పేర్ల లక్ష్మయ్య మద్దిమడుగు అచ్చిత్ కుమార్ ఇట్టి కార్యక్రమంను ఉద్దేశించి మారుపాక గోపాల్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘ ఎంఆర్పిఎస్ ఉద్యమం ఈరోజు వరకు




నిలబడి విజయం సాధించింది.

అంటే రాష్ట్రంలో ఉన్న సబ్బండ కులాలు ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉండి సహకరించడం వల్లే ఈరోజు లక్ష్యాన్ని చేరుకున్నామని అని ఆయన అన్నారు గౌరవ శ్రీ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ గారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు పండ్లు కేక్ కట్ చేసి ప్రజలకు పంచినారు. ఎంఆర్పిఎస్ పోరాటంలో భాగంగా వికలాంగులు ఒంటరి మహిళలు వితంతులు ఆరోగ్యశ్రీని కార్యక్రమాలపై ఎమ్మార్పీఎస్ పోరాటం ఫలితమే దండోరా ముందుండి నడిపించిందని ఆయన అన్నారు

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ,జూలై 7(వార్త వేదిక సూర్య):

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తాను మార్క్ చేసిన ఫిర్యాదులను తిరిగి కింది స్థాయికి మార్క్ చేయకుండా ప్రత్యక్షంగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా స్థాయిలో వచ్చిన ఫిర్యాదులు జిల్లా అధికారులతో పాటు, మండల స్థాయి అధికారులకు మార్క్ చేయడం జరుగుతున్నదని అయితే అలా వచ్చిన వాటిని అధికారులు వారి స్థాయిలోనే పరిష్కరించే చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా తిరిగి కింది స్థాయికి పంపించవద్దని, ఒకవేళ సమస్యను పరిష్కరించడంలో ఏమైనా ఇబ్బంది ఉంటే పిర్యాదుదారుకు స్పష్టంగా తెలియ



జేయాలని చెప్పారు. రేషన్ కార్డుల దరఖాస్తులను పౌరసరఫరాల అధికారులు క్షుణ్ణంగా పర్యవేక్షించాలని, రేషన్ కార్డుకు చేసుకున్న దరఖాస్తు తిరస్కరణకు గురైతే స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. మండలాల ప్రత్యేక అధికా రులు, ఎంపీడీవోలు వారి పరిధిలోని కేజీబీవీలను సందర్శించాలని, కేజీబీవీ లలో తక్షణ పనుల నిమిత్తం 20000 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అయితే సంబంధిత కేజీబీవిల ప్రత్యేక అధికారులు వారికి నచ్చిన పనులు కాకుండా, అవసరమైన వాటిని ప్రతి పాదించాలని సూచించారు. చాలా కేజీబీవీలలో కోతుల బెడద కారణంగా ఫెన్సింగ్ అవసరం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, సిమెంట్ ఫెన్సింగ్ కు ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున, ఇతర ఫెన్సింగ్ ప్రతిపాదించాలని చెప్పారు. కాగా ఈ సోమవారం మొత్తం (70) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (47),జిల్లా అధికారులకు (23) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి ,గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.






తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మైలారం యాదమ్మ జాలిగాం కనకరాజు ఇటీవల మరణించడంతో రెండు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5000 చొప్పున ఆర్థిక సహాయాన్ని మన క్రషర్ యజమాని సత్తిరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పనగట్ల లక్ష్మణ్, సిద్ధంకి మహేష్, జాలిగాం కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మానాన్న అనాధాశ్రమంలో వైద్య శిబిరం, మందులు పంపిణీ

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని అమ్మా నాన్న అనాధాశ్రమంలో సోమవారం శ్రీ రామానుజ చారిటబుల్ ట్రస్ట్, జనహిత సేవా ట్రస్ట్, భారత్ వికాస్ పరిషత్‌ల ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ పరీక్షా శిబిరం




నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న వారిలో 300 మందికి రక్తంలో హిమోగ్లోబిన్ ను పరీక్షించారు. రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికి ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్, డాక్టర్ ధనుంజయ్, బివిపి కొమురం భీమ్ చౌటుప్పల్ శాఖ అధ్యక్షుడు చీకూరి వెంకటేశం, సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, జనహిత క్యాంపు కోఆర్డినేటర్ బి నర్సింగ్ రావు, వాలంటీర్లు కల్పనా దత్త, రాజేశ్వరి, స్నేహ, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలాలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఈ ఈకి వినతి

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండకు వెళ్లే రోడ్డులో సర్వేనెంబర్ 176 లో బఫర్ జోన్‌కు సంబంధించిన నాలా స్థలం ఆక్రమించుకుని చేపట్టిన నిర్మాణాన్ని వెంటనే తొలగించి నాలా స్థలాన్ని కాపాడాలని కోరుతూ సోమవారం బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు ఇరిగేషన్ శాఖ ఈ ఈ మనోహర్ కు వినతిపత్రం అందజేశారు. ఇట్టి నిర్మాణనికి ఎన్ ఓ సి



కి సంబంధించిన పవర్ ఎవరు ఇచ్చారు, పర్మిషన్ ఏ విధంగా వచ్చినదని, గతంలో ఈ స్థలంలో చేపట్టిన నిర్మాణాలను అప్పటి జిల్లా కలెక్టర్ తొలగించారని, నేడు నాటి కలెక్టర్, పురపాలక పాలకవర్గం లేని సమయంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారని, వీటిపై తగు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ఈ స్థలంకు, నాలాకు రక్షణ కల్పించాలని ఈ ఈ ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల భిక్షంగౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం, వనం ధనంజయ, ఉప్కాగుల నాగరాజు, వంగాల రమాకాంత్, వరగంటి భాను ప్రకాష్, చెన్నగోని శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం మందకృష్ణ పుట్టిన రోజు వేడుకలు

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలో సోమవారం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ జెండాను ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగ స్వామి మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అంటే




మాదిగలకు ఒక పండుగ రోజు అన్నారు. మందకృష్ణ మాదిగ ఒక సామాజిక న్యాయం కోసం 31 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, బోయ దేవేందర్, అల్మాస్ పేట కిష్టయ్య, ఊదరి నరసింహ, ఊదరి వెంకటేష్ మహాజన్, అర్జున్, కట్టెల లింగస్వామి, బోయ రాము, ఊదరి శ్యాం సుందర్, ఆరుట్ల లింగస్వామి, బోయ వెంకట్, ఎర్ర గౌతం, ఎర్ర శంకర్, బోయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







# సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదు

**మహిళల కమిట్మెంట్ చాలా గొప్పది, కుటుంబం కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తారు**

**మహిళలు రానించని రంగం లేదు, యుద్ధ విమానాలు నడుపుతున్నారు, యుద్ధాల్లో పాల్గొంటున్నారు**

**కుట్టు శిక్షణ పొందిన 2వేల మంది మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):**
సమాజంలో తల్లి ప్రేమను మించింది లేదని, అమ్మలాంటి మహిళలకు అండగా ఉంటానని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో మదర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణ పొందిన 2వేల మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళల కమిట్మెంట్ చాలా గొప్పదని, కుటుంబం కోసం తమ జీవితాన్ని త్యాగం చేస్తారని, ఈ రోజుల్లో మహిళలు రానించని రంగమే లేదని, యుద్ధ విమానాలు నడుపుతూ యుద్ధాల్లో పాల్గొంటున్నారన్నారు. మీ భర్త తప్పు చేస్తే నిలదీయ్యండని, వాళ్ళు వినకపోతే నాకు చెప్పండన్నారు. మహిళలను హింసించే వారు ఇప్పటికైనా మారాలని, మహిళలు ధైర్యంగా ఉండి భర్త వైఖరిని మార్చి కుటుంబం గురించి అర్థం అయ్యేలాగా వివరించాలన్నారు.

మహిళా ఫౌండేషన్ ప్రారంభించడం ఆనందంగా ఉందని ఉచితంగా కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలను ఎమ్మెల్యే అభినందించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో 67శాతం మంది మహిళలు శిక్షణ పొందేలా తోడ్పాటును అందించిన ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు, ఫౌండర్ వ్యవస్థాపకులు బొజ్జ సంధ్యారెడ్డి సేవలు మర్చిపోకూడదని, ఇలాంటి వారికీ నా సహకారం, ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. మహిళలు ఉచితాలు అడగడం లేదు, వాళ్ళ కాళ్ళ పైన కష్ట పడతారు అదే కోరుకుంటున్నానన్నారు.

నిన్న పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఉన్న 62 ప్రభుత్వ పాఠశాలలలో ప్రతిభ చూపిన 188 మందికి నగదు బహుమతితో పాటు ప్రతిభ పురస్కారాలు అందజేసిన కార్యక్రమంలో 80 శాతం మంది విద్యార్థినులు ఉన్నారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఇంటికి మహాలక్ష్మి లాంటి స్త్రీ కష్టాల్లో కుంగిపోవొద్దని, కుటుంబ పరిస్థితి ఎంత దినంగా మారిన నా లాంటి వారిని ఆశ్రయిస్తే ఆర్థిక సహకారం అందచేస్తానని, వేల మంది మహిళలకు నేను ధైర్యం చెప్పి నా చేతనైనా సహకారం అందించానన్నారు. నేను మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలనను సాధ్యం చేశానని, మహిళలు ఇప్పుడు సంతోషంగా ఉన్నార న్నారు. మా అమ్మ కోమటిరెడ్డి సుశీలమ్మ పేరట ఏర్పాటుచేసిన ఫౌండేషన్ ద్వారా 15 కోట్లతో వృద్ధాశ్రమం స్థాపించానని, కరోనా సమయంలో కోట్లాది రూపాయలతో నిత్యావసర సరుకులు అందించానని, 25 లక్షలతో విద్యలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థు లను ప్రోత్సహించడానికి నగదు బహుమతి ఇచ్చానని, వలిగొండ రోడ్‌లో ఒక ఎకరం స్థలాన్ని ప్రభుత్వం తరపున కేటాయించి స్కిల్ డెవలప్మెంట్ కోసం అవసరమైతే 5 కోట్ల వరకు ఖర్చుచేసి భవనం కట్టిస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఫౌండర్ వ్యవస్థాపకురాలు బొజ్జ సంధ్యారెడ్డి, కార్యనిర్వాక అధ్యక్షురాలు డాక్టర్ ఏ కోమలిరెడ్డి, చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, నాయకులు పబ్బు రాజు గౌడ్, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెన్ రెడ్డి రాజు తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కుట్టు శిక్షణ పొందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెలో సమస్త కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలి

**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్**

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):**
జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సార్వత్రిక సమ్మెలో సమస్త కార్మికులంతా పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సమ్మె బుక్ లెట్స్‌లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అనేక కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని కార్మిక హక్కుల కోసం




ప్రభుత్వాన్ని కదిలించాలని పోరాటాల ద్వారా సాధించుకున్న గత కార్మిక చట్టాలను కాలరాస్తూ నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కుల్ని బిజెపి ప్రభుత్వం కాలరాశిందని అన్నారు ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వాణిజ్య సంస్థలలో రోజుకు 10 గంటలకు తగ్గకుండా పనిచేయడాని తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన జీవోను వెంటనే ఉపసంహరించు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుండెబోయిన వెంకటేశం సిఐటియు నాయకులు గుండెబోయిన రాజు కోట శ్రావణ్ ఆంజనేయులు జిపి కార్మికులు మాధవి సుశీల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి భూమి పూజ..

**మోత్కూరు, జూలై 07 (వార్తా వేదిక సూర్య):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ భవన నిర్మాణం కోసం స్థానికుడైన ఎన్. ఆర్.ఐ. పోచం నారాయణ గారి తల్లిదండ్రులైన పోచం సత్తయ్య కిష్టమ్మల స్మారకార్థం మార్కండేయ స్వామి ఆలయం సమయంలో 104 గజాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నర్సింహ్మా రెడ్డి , స్థల దాత పోచం నారాయణ"లు సంయుక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా లక్ష్మి నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ తాము కోరగానే పట్టణంలోని 104 గజాల స్థలాన్ని కేటాయించారని చెప్పారు. ఈ భవన నిర్మాణానికి తమ రెడ్ క్రాస్ సభ్యులు, దాతల విరాళాల సహకారంతో నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సంద



ర్భంగా స్థల దాత పోచం నారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయినట్టువంటి రెడ్ క్రాస్ ఈ ప్రాంతంలో చేపడుతున్న స్వచ్ఛంద సేవలను గుర్తించి స్థలాన్ని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు ఈ స్వచ్ఛంద సేవలు మరింతగా విస్తృతం కావాలన్నదే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోచం నారాయణ"ను రెడ్ క్రాస్ సొసైటీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మోత్కూరు మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఓ. సత్యనాద్, మెట్టుమంగేష్, ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి. ప్రభాకర్ రెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, ఎస్ ఎన్ చారి, ప్రతినిధులు అహ్మద్, చేపురి అనిల్ ,ప్రసాద్, సూరోజు భాస్కరాచారి, బండారు వెంకట్ రెడ్డి, బాధే లక్ష్మణ్ ,వెంకటేశ్వరరావు, పి.ప్రవీణ్ సోమ వెంకన్న, చల్లా వెంకట్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గోన్నారు.

# యోగా గురువులకు సన్మానం

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):** సర్వే జన సుఖినోభవంతు ఫౌండేషన్ నాల్గవ వార్షికోత్సవాలు, సోమ జనార్దన్ రెడ్డి 86వ జన్మదిన కార్యక్రమంలో భాగంగా ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్ రెడ్డి - రాధికారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం యోగా గురువులందరికి యోగా, ధ్యాన మందిరం స్వాములవారి లింగోటంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో యోగా గురువు పతాంజలి రాష్ట్ర అధ్యక్షుడు శివుడు గురూజీ, ఆది యోగి పరమేశ్వర యోగ ఫౌండేషన్ తుల్జపూరి వినోద్ కుమార్ గురూజీ, కర్ణాకర్ గురూజీ, సత్యం గురూజీ, రుక్మిణి మాతాజీ, దీక్షిత్ స్వామి గురూజీ శ్రీనివాస్ గురూజీ, రమేష్ బాబు గురూజీ, పాండు గురూజీ, రామ్ రెడ్డి గురూజీ, గోపాల్ గురూజీ, సంధ్య గురూజీ, పాపయ్య గౌడ్ గురూజీ, హరీష్ గురూజీ, సాత్విక్ గురూజీ, మల్లేష్ గురూజీ, రామ్ రెడ్డి గురూజీ, మురళి గురూజీ, సైదులు గురూజీ, యోగ సాధకులు చెనగోని అంజయ్య గౌడ్, విజయలక్ష్మి, వసంత, జిల్లా బిక్షపతి, గంజి గణేష్, రాచకొండ నరసింహ, లోడే బిక్షం, శారద, కృష్ణవేణి, వర్మ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి

**- గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**

**చౌటుప్పల్, జూలై 7 (వార్త వేదిక సూర్య):**
ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గుర్తింపు లేని అనేక ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రులు చేస్తున్న వైద్య వ్యాపారాన్ని జిల్లా అధికారులు అందించకపోవడంతో యదేచ్ఛగా ఇష్టానుసారంగా టెస్టుల పేరుతో, ఆపరేషన్ల పేరుతో విపరీతంగా డబ్బులు వసూలు చేస్తూ పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్నారని వారు అన్నారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో గుర్తింపు లేని ఆసుపత్రులు అనేకం వెలిశాయని వారి పట్ల జిల్లా వైద్యాధికారులు చూసి



చూడనట్లుగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో సంబంధం లేకుండా ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని పేరుమోసిన ఆసుపత్రులు లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ వేల రూపాయలు బాధితుల వద్ద నుండి వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నారని వారు అన్నారు. కనీసం వైద్యుడిగా గుర్తింపు లేని ఆర్.ఎం.పి జిఎంపి సర్టిఫికెట్ తో ఆస్పత్రులు నెలకొల్పి బయట నుండి డాక్టర్లను పిలిపించుకొని వైద్య వ్యాపారాన్ని నడుపుతున్నారని వారు అన్నారు. ఇప్పటికే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తింపు లేని ఆసుపత్రుల సమాచారాన్ని సేకరించడం జరిగింది.

వీటిపై కనీసం జిల్లా వైద్యాధికారులు దృష్టి లేకుండా వారికి యదేచ్ఛగా స్వేచ్ఛనిస్తూ నిర్వహించుకునేల చూస్తున్నారని వారన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న అనేక ల్యాబ్ లు ప్రభుత్వం నిబంధనలను పక్కకు పెట్టి వారికి ఇష్టానుసారంగా అవసరం లేకపోయినా టెస్టులు చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు వెంటనే జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి గుర్తింపు లేని ఆసుపత్రులను గుర్తించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, ఎండి సోహెల్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
మంగళవారం
08, జులై 2025



# సినీ వార్తలు

## 11న థియేటర్లలో "దీర్ఘాయుష్మాన్ భవ"



కార్తీక్‌రాజు, నోయల్,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా ఎం.పూర్ణానంద్ దర్శకత్వంలో త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయల పాటి మురళీకృష్ణ నిర్మించిన "దీర్ఘాయుష్మాన్ భవ" చిత్రం విడుదలకు సిద్ధమైంది. కాగా ఈ చిత్రం ట్రైలర్, ప్రోమోస్ , పాటలను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన ప్రీ రిలీజ్ కార్యక్రమంలో పలువురు అతిథులు ఆవిష్కరించారు. ట్రైలర్ ను తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, ఫిలిం ఛాంబర్ సెక్రటరీ కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రోమోస్ ను ప్రముఖ నటుడు ఓ.కల్యాణ్, పాటలను జబర్దస్త్ ఆర్.పి. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, మాట్లాడుతూ, కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బావుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్ లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆస్తిస్తున్నాను" అని అన్నారు. చిత్రాన్ని నట్టీస్ ఎంటర్ టైన్మెంట్స్ డిస్ట్రిబ్యూషన్ తరపున థియేటర్లలో విడుదల చేస్తున్న నట్టి కుమార్ మాట్లాడుతూ,," చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. చిన్న సినిమాకు 2-30 గంటల షో ను కేటాయించాలి. మల్టీ ప్లెక్స్ లలో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీ లో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు.

## పూరిసేతుపతి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, వెర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి తొలిసారిగా కలిసి చేస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్-ఇండియా మూవీ చపూరిసేతుపతి. ఈ ప్రాజెక్ట్‌ను జెబి మోషన్ పిక్చర్స్ జెబి నారాయణ్ రావు కొండ్రోల్లా కొలాబరేషన్ లో పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్ నిర్మిస్తున్నారు. చార్మీ కౌర్ సమర్పిస్తున్నారు.



ఈ చిత్రంలో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త కథానాయికగా నటిస్తోంది. ఇటీవలే లాంచ్ అయిన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించింది. ప్రస్తుతం విజయ్ సేతుపతి, సంయుక్త, ఇతర తారాగణం సభ్యులు పాల్గొనే కీలక సన్నివేశాలను భారీ సెట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎలాంటి బ్రేక్స్ లేకుండా షూటింగ్ శరవేగంగా కొనసాగుతుంది. దర్శకుడు పూరి జగన్నాథ్ సినిమా ప్రతి అంశంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. టబు, విజయ్ కుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ట్రూ పాన్-ఇండియా ఎంటర్‌టైనర్‌గా చపూరి సేతుపతి దేశ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించే లక్ష్యంతో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం,హిందీ ఐదు భాషలలో విడుదల కానుంది.

## హొంబలే ఫిల్మ్స్ 'కాంతారా: చాప్టర్ 1' కొత్త పోస్టర్



2022లో విడుదలైన "కాంతార" సినిమా ఇండియన్ సినిమా పరంగా సరికొత్త దిశగా అడుగు వేసింది. సంవత్సరం లోనే అతిపెద్ద స్లీపర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించింది. పాన్-ఇండియా లెవెల్లో భారీగా విజయం సాధించి, కొత్త బంచ్‌మార్క్ క్రియేట్ చేసింది. కేజీఎఫ్, సలార్, కాంతార లాంటి బ్లాక్‌బస్టర్స్ ఇచ్చిన హొంబలే ఫిలింస్‌కి ఇది ఇంకో గొప్ప మైలురాయి అయ్యింది. ఇప్పుడు అదే సినిమాకి ప్రీక్వెల్‌గా రాబోతున్న కాంతార: చాప్టర్ 1 పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రిషబ్ శెట్టి ఎప్పుడూ చూడని థ్రిల్లింగ్ అవతార్‌లో ఉన్న పోస్టర్ ఇప్పటికే ప్రేక్షకులలో సంచలనం సృష్టించింది. ఇప్పుడు, రిషబ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి, షూటింగ్ పూర్తయినట్లు అనౌన్స్ చేశారు. లక్షలాది మందిని అలరించిన మాస్టర్ పీస్ 'కాంతార: చాప్టర్ 1' ప్రీక్వెల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. కొత్తగా విడుదలైన పోస్టర్ ఉత్సాహాన్ని మరింత పెంచింది. రిషబ్ శెట్టి, అతని అభిమానులకు ఇది పర్ఫెక్ట్ బర్త్ డే గిఫ్ట్. కాంతార: చాప్టర్ 1 లక్షలాది మందిని అలరించిన లెజెండ్ మూలాలకు ఆడియన్స్ ని తీసుకెళుతుంది. కొత్త పోస్టర్‌ను మేకర్స్ సోషల్ నే షేర్ చేస్తూ.. కాంతారా- లక్షలాది మందిని కదిలించిన మాస్టర్ పీస్ 'కి ప్రీక్వెల్. లెజెండ్ వెనుక ఉన్న ట్రైల్‌బ్లేజింగ్ ఎనర్జీ ఏరిషబ్ శెట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు. డివైన్ సినిమాటిక్ విజువల్ వండర్ మోస్ట్ అవైటెడ్ ప్రీక్వెల్... కాంతార చాప్టర్ 1 అక్టోబర్ 2, 2025న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ .. అని పోస్ట్ చేశారు.

మేకర్స్ విడుదలను అనౌన్స్ చేయడంతో సినిమా కొత్త పోస్టర్ 'కాంతారా: చాప్టర్-1' చుట్టూ ఉన్న ఉత్సాహం మరింత పెరిగింది. హొంబాలే ఫిల్మ్స్ విజన్, రిషబ్ శెట్టి అంకితభావం, ఫస్ట్ చాప్టర్ లెగసీతో ఈ చిత్రం మరో సినిమాటిక్ మైలురాయిగా మారే దిశగా సాగుతోంది.

## 'ఎలీ ఇండియా'పై నభా నటేష్

ప్రముఖ మేగజైన్ ఎలీ ఇండియా తన జూలై ఎడిషన్ కవర్ పేజీపై బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ నభా నటేష్ ను పబ్లిష్ చేసింది. తన పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో సౌత్ ఇండియన్ సినిమాలో నభా తనదైన ప్రత్యేకతను సంపాదించుకుందని ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీ స్టోరీలో పేర్కొంది. ఎలీ ఇండియా మేగజైన్ కవర్ పేజీపై పబ్లిష్ కావడం నభా నటేష్ కు దక్కిన మరో గౌరవంగా భావించవచ్చు. ఇటీవలే నభా 'స్టైల్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్' గా ఔట్ లుక్ అవార్డ్ గెల్చుకోవడం విశేషం.

నభా లేటేస్ట్ గా తెలుగులో బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తోంది. నిఖిల్ హీరోగా నటిస్తున్న స్వయంభు మూవీలో నభా నటేష్ హీరోయిన్ గా నటిస్తోంది.

ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ లో ఉంది. అలాగే నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ నటిస్తోంది. ఈ రెండు చిత్రాలతో నభా నటేష్ మరోసారి అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి.



# స్పోర్ట్స్ | SPORTS

## ట్రిపుల్ సెంచరీ చేసిన వియాన్ ముల్డర్

టెస్టు క్రికెట్లో అరుదైన రికార్డు నమోదైంది. జింబాబ్వే, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న రెండవ టెస్ట్‌లో వియాన్ ముల్డర్ ట్రిపుల్ సెంచరీ సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్ట్ రెండవ రోజున సోమవారం నాడు ఆటలో భాగంగా కేవలం 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ పూర్తి చేసి అరుదైన ఘనత సాధించాడు.వియాన్ ముల్డర్ ప్రపంచంలోనే కెప్టెన్‌గా తన తొలి టెస్ట్‌లోనే ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి ఆటగాడిగా దక్షిణాఫ్రికా బ్యాటర్ నిలిచాడు. తెంబా బావుమా జింబాబ్వేతో జరుగుతున్న ఈ సిరీస్‌లో భాగం కాలేదని, అతని స్థానంలో కేశవ్ మహారాజ్ కు తాత్కాలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. కానీ గాయం కారణంగా కేశవ్ మహారాజ్ జింబాబ్వేతో రెండవ టెస్ట్‌కు దూరమయ్యాడు. కేశవ్ మహారాజ్ స్థానంలో ముల్డర్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టాడు.



ఈ క్రమంలో కెప్టెన్‌గా తన తొలి ఇన్నింగ్స్‌లోనే టెస్టు క్రికెట్ చరిత్రలో ట్రిపుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్ గా వియాన్ ముల్డర్ నిలిచాడు. వియాన్ ముల్డర్ చేసింది టెస్ట్ చరిత్రలో రెండవ అత్యంత వేగవంతమైన ట్రిపుల్ సెంచరీ.

కాగా ఈ జాబితాలో తొలి స్థానంలో టీమిండియా మాజీ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఉన్నాడు. సెహ్వాగ్ ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి వియాన్ ముల్డర్ చాలా దగ్గరగా వచ్చాడు. కానీ సాధ్యం చేసుకోలేకపోయాడు. డాషింగ్ బ్యాటర్ వీరేంద్ర సెహ్వాగ్ 2008లో దక్షిణాఫ్రికా జట్టుపైనే 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే ఫాస్టెస్ట్ ట్రిపుల్ సెంచరీ. 17 ఏళ్లు గడిచినా ఈ రికార్డు చెక్కు చెదరలేదు. తాజాగా 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ సాధించిన దక్షిణాఫ్రికా బ్యాటర్ ముల్డర్ ఈ జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు. వీరి తరువాత మూడో స్థానంలో ఇంగ్లాండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఉన్నాడు. బ్రూక్ గత సంవత్సరం పాకిస్తాన్‌పై 310 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయడం తెలిసిందే. దక్షిణాఫ్రికా తరపున ఓ ఇన్నింగ్స్ లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ క్రమంలో హాషీం ఆమ్లా 311 పరుగులను దాటేశాడు. టెస్టుల్లో క్వాడ్రపుల్ సెంచరీ చేసిన వెస్టిండీస్ స్టార్ బ్యాటర్ బ్రియాన్ లారా రికార్డుపై కన్నేశాడు.

## విషాదాలను దిగమింగుకుని
# ఆటలో మమేకమై..

భారత యువపేసర్ ఆకాశ్‌దీప్ ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్‌పై 336 పరుగుల తేడాతో గెలిచిన చారిత్రాత్మక టెస్ట్‌లో పది వికెట్లు తీసి సత్తా చాటాడు. ఇంగ్లీష్ గడ్డపై టీమ్‌ఇండియా గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఆ వేదికపై గెలుపుతో దశాబ్దాల అనే రికార్డులను తిరిగి రాయడంలో మూలస్తంభంగా నిలిచాడు. ఈ విజయంతో ఆకాశ్ దీప్ పేరు ఇటు భారత్, అటు ప్రపంచ క్రికెట్‌లో మారుమోగుతోంది. అయితే ఈ విజయం ఆకాశ్ దీప్‌కు అంత ఈజీగా రాలేదు. తనకు ఇప్పటి వరకు ఎదురైన విషాధాల్లోంచి వచ్చిన కన్నీళ్లలో ఒక్కో బొట్టును ఇటుకగా పేర్చుకొని తన కెరీర్‌ను తానే నిర్మించుకున్నాడు. ఒకవైపు క్రికెట్ ఆడాలన్న తపన, మరోవైపు కుటుంబంలో ఒక్కొక్కరుగా మరణిస్తున్న బాధలను దిగమింగుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్నాడు. ఆకాశ్ దీప్ వయసు ఇప్పుడు 28 ఏళ్లు. మూడు పదుల వయసు దాటకముందే జీవితంలో చూడాల్సిన అన్ని బాధలు, విషాధాలను చూశాడు. 1996లో బిహార్‌లో జన్మించిన ఆకాశ్ దీప్ స్థానికంగా క్రికెట్ ఆడటానికి అవకాశాలు లేకపోవడంతో బంగాల్‌లోని దుర్గాపూర్‌కు వలస వెళ్లాడు. క్రికెట్‌లో సాధన చేస్తూ రంజీలో ఆడే అవకాశం ఉన్న సమయంలో కుటుంబంలో వరుస విషాధాలు కమ్మేశాడు. 2015లో కుటుంబ పెద్ద అయిన తండ్రిని కోల్పోయాడు. ఆ తర్వాత రెండు నెలలకే తన అన్న సైతం చనిపోయారు. కేవలం రెండే రెండు నెలల్లో తన కుటుంబ పరిస్థితి అంతా మారిపోయింది. కుటుంబాన్ని చూసుకునే బాధ్యత అతడిపై పడింది. ఫలితంగా మూడు సంవత్సరాల పాటు బ్యాట్ పట్టలేకపోయాడు. తండ్రి, అన్న మరణాల నుంచి కుటుంబం కాస్త తేరుకున్న తర్వాత 2018లో మళ్లీ ఆకాశ్ దీప్ ప్రాక్టీస్ మొదలు పెట్టాడు. కోల్‌కతాలోని యునైటెడ్ క్లబ్ నుంచి %జూాదీ% సెకండ్ డివిజన్ లీగ్‌లో మళ్లీ ఆడటం ప్రారంభించాడు. అక్కడే అతనికి భారత పేసర్ మహమ్మద్ షమీ పరిచయం అయ్యాడు. ఆకాశ్ దీప్‌కు అండగా నిలిచాడు. షమీ సహకారంతో పేస్ పెంచిన ఆకాశ్, బెంగాల్ అండర్-23 నుంచి సీనియర్ జట్టులోకి అడుగుపెట్టాడు. 2019-20 రంజీ సీజన్‌లో 35 వికెట్లతో బెంగాల్‌ను ఫైనల్‌కి చేర్చిన కీలక బౌలర్‌గా ఎదిగాడు. 2022లో ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ద్వారా అరంగేట్రం చేశాడు. అయితే ఆకాశ్ దీప్ సెలెక్టర్ల దృష్టిలో పడింది మాత్రం 2023లోనే కావడం గమనార్హం. ఆ ఏడాది జరిగిన రంజీ సీజన్‌లో హర్యానాపై 10 వికెట్లు,



మధ్యప్రదేశ్‌పై సెమీఫైనల్లో ఐదు వికెట్లు తీసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఆ సీజన్‌లో మొత్తం 41 వికెట్లు తీసి బెంగాల్‌కి టాప్ బౌలర్‌గా నిలిచాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో %ూా% సిరీస్, సౌతాఫ్రికా టూర్, దులీప్ ట్రోఫీ వంటి ఫార్మాట్లలో అద్భుతంగా రాణించిన అతను ఇంగ్లాండ్‌తో రాంచీలో నాలుగో టెస్టులో అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచ్‌లోనే 57/3తో సత్తా చాటాడు. ఇంగ్లాండ్‌కు చుక్కలు చూపించాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన బార్డర్-గవాస్కర్ ట్రోఫీలోనూ అతను మంచి బౌలింగ్ చేశాడు. అయితే ఆ సిరీస్‌లో గాయం కావడంతో మళ్లీ విరామం తీసుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత కోలుకోని ఐపీఎల్-2024 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున బరిలోకి దిగినా అంతగా ఆకట్టుకోలేదు. అయితే ప్రస్తుతం ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో ఆకాశ్ దీప్‌కు అవకాశం రాగా దుమ్ముదులిపాడు. ఇంగ్లండ్‌ను 336 పరుగుల తేడాతో ఓడించిన ఈ టెస్ట్‌లో, ఆకాశ్ దీప్ 10/187 బౌలింగ్ ఫిగర్స్‌తో ఇంగ్లండ్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన బౌలర్‌గా నిలిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 4/88, రెండో ఇన్నింగ్స్‌లో కెరీర్‌లో తొలి ఐదు వికెట్లు తీసి 6/99తో అదరగొట్టాడు. టెస్టు విజయంలో ఆకాశ్‌దీప్ పాత్రను కెప్టెన్ శుభ్మన్ గిల్ కూడా అంగీకరించాడు. ఆకాశ్ స్పెల్ వల్లే హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్‌ల మధ్య 303 పరుగుల భాగస్వామ్యాన్ని విడగొట్టడం సాధ్యమైందని చెప్పుకొచ్చాడు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**